# యేసును గూర్చిన శుభవర్తమానము

## క్రిష్టి ఆకిన్స్ బ్రానర్

తెలుగు అనువాదము :

**పూనూరి కోటేశ్వరరావు**

సౌవార్తీకరణ వరుసలు

ప్రాధమిక సౌవార్తీకరణ వరుసలు



# యేసును గూర్చిన శుభవర్తమానము

## మరియు

# క్రీస్తులో నూతన జీవిత ప్రారంభము

### బైబిలు కథలను ఎలా ప్రారంభించాలి:

1. కథలు అర్థమగునట్లు చేయుమని ప్రభువునకు చిన్న ప్రార్థన చేస్తు కూడికను ప్రారంభించుము.

2. కథను చెప్పుటకు క్రింది పద్ధతిని ఉపయోగించుము :

   చిన్న పుస్తకములోనుండి కథను ఒకసారి చదివి, నీవు చదివిన దానిని నీ స్వంత మాటలలో వివరించుము. ఈ పద్ధతిని ఉపయోగించుటవలన కథను రెండుసార్లు వినే అవకాశం ఆ వ్యక్తికి కలుగుతుంది మనియు సులభరీతిగా అది వివరించబడుతుంది. ఏవైనా అదనపు ప్రతులు నీయొద్ద ఉన్నట్లయితే వారు కూడా పాల్గొనే విధంగా కథలను వ్యక్తులు చదవగల్గునట్లు వారికిమ్ము.

3. కథ ముగింపులో నాయకుడు మౌఖిక ప్రశ్నలను అడుగవలెను. ఈ ప్రశ్నలు అడుగుటలో ఉద్దేశ్యము పునర్విమర్శ చేసుకొనుటకే గాని చర్చ కొరకు, పరిపూర్ణత కొరకు కాదు.

4. ఆత్మీయ సత్యాలను చదువుము. ప్రతి ఆత్మీయ సత్యమును గూర్చి చర్చించుటకు, ప్రశ్నించుటకు ప్రతి గ్రూపు సభ్యునకు స్వేచ్ఛను అనుమతించవలెను. ఎన్నడూ ఎవరితోను వాదము లేక చర్చ పెట్టుకొనకుండా జాగ్రత్తపడుము. ఇక్కడ ఆత్మీయ సత్యాలను గ్రూపు సభ్యులు ఒప్పుకొనవలసిన లేదా అంగీకరించవలసిన అవసరము లేదు. దేవుని వాక్యము ద్వారా వారికి ప్రత్యక్షపరచబడుచుండగా వారు అర్థము చేసుకొనడమే చాలా ప్రాముఖ్యమైన సంగతి.

5. ఆత్మీయ సత్యముల తర్వాత ప్రతి వ్యక్తికి తన గ్రూపుతో అవసరతలను మరియు

ప్రార్థనా విన్నపములను పంచుకొనుటకు సమయము ఉండాలి.

6. గ్రూపునందలి ప్రతి అవసరము మరియు/ లేదా ప్రతి వ్యక్తి కొరకు పత్యేకముగా ప్రార్థించాలి. గ్రూపు వృద్ధియగుచుండగా మరియు మనుష్యులు ప్రభువును అంగీకరించుచుండగా ఈ విజ్ఞాపన సమయములో ప్రతియొక్క ఇతరుని కొరకు ప్రార్థించుటకు సభ్యులను అనుమతించుము.

7. ఏడవ పాఠము ముగింపులో వారి ప్రభువుగా యేసును వారు అంగీటరించునట్లు వారిని ఆహ్వానించుము. ఏడు వారముల కాలములో ఎప్పుడైనా సరే ఎవరైనా యేసుకు తమ జీవితాలనర్పించుటకు ఆసక్తి వ్యక్తము చేసినట్లైతే యేసును తమ ప్రభువుగా ఎలా చేసుకోవాలో నీవు వారికి వివరించవలసియున్నది. అంతేకాదు ఆ విధంగా వారు చేయునట్లు వారికి అవకాశము ఇవ్వవలెను.



# యేసును గూర్చిన శుభవర్తమానము

- క్రిష్టి ఎ.బ్రౌనర్

## యేసు పుట్టుక - పాఠము-1

### *మత్తయి 1-2*

**"ఇట్లు అబ్రాహాము మొదలుకొని దావీదు వరకు తరములన్నియు పదునాలుగు తరములు. దావీదు మొదలుకొని యూదులు బబులోనుకు కొనిపోబడిన కాలము వరకు పదునాలుగు తరములు. బబులోనుకు కొనిపోబడినది మొదలుకొని క్రీస్తువరకు పదునాలుగు తరములు" –*మత్తయి 1:17***

యూదా స్త్రీయైన మరియ ఎటువంటి లైంగిక సంబంధములు లేకుండానే పరిశుద్ధాత్మ వలన గర్భవతియైనది. ఆమెను ప్రధానము చేసుకొన్న వ్యక్తి నీతిమంతుడైయుండి, బహిరంగముగా ఆమెను అవమానపరచనొల్లక, రహస్యముగా వారి వివాహ ప్రధానమును రద్దు చేయాలనుకున్నాడు. అతడు ఈలాగు చేయ నిశ్చయి,చుకొనగా, ఆ రాత్రియందే దేవదూత అతనికి స్వప్నమందు ప్రత్యక్షమై, "దావీదు కుమారుడైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేస్సుకొనుటకు భయపడకుము. ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది. ఆమె యొక కుమారుని కనును. తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువ"నెను. యెషయా ప్రవక్త పాత నిబంధనలో "ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు." అని ఏ స్త్రీని చెప్పినాడో ఆ స్త్రీయే ఈ మరియ. ఇమ్మానుయేలు అనగా "దేవుడు మనకు తోడు" అని అర్థము.

యోసేపు నిద్రనుండి మేలుకొని దూత తనకాజ్ఞాపించినట్లు చేసెను. అతడు మరియను వివాహము చేసుకున్నాడు గానీ, శిశువు పుట్టువరకు వారిద్దరూ శారీరక సంబంధము ఎరుగకుండిరి. యోసేపు దూతచే బోధింపబడిన ప్రకారముగా ఆ శిశువుకు యేసు అని పేరు పెట్టెను. ఇప్పుడు యేసు ఇశ్రాయేలు దేశములో

యూదా రాష్ట్రమునందలి బేత్లెహేము అను పట్టణమునందు జన్మించెను. ఆ సమయమున హేరోదు యూదా రాష్ట్రమునకు రాజుగానున్నాడు.

తూర్పు దేశపు జ్ఞానులు ఆకాశమునందలి ప్రకాశమానమైన నక్షత్రమునసరించి యూదయకు వచ్చిరి. వారియొక్క విద్య ప్రకారము ఈ నక్షత్రము యూదయలో వాగ్దానపు రాజు పుట్టియున్నాడని సూచించుచున్నది. ఆ శిశువు ఎక్కడ ఉంటాడోననేది ఖచ్చితంగా తెలుసుకోకుండానే వారు యూదయ జిల్లా రాజుయైన హేరోదునొద్దకు మొదట వచ్చి యూదులకు క్రొత్తగా పుట్టిన రాజు ఎక్కడ అని అడిగిరి.

వారు చెప్పిన విషయముతో హేరోదు కలత చెంది తన మత సలహాదారులు మరియు యాజకులనందరిని రహస్యసమావేశమునకు పిలిచినాడు. యూదా ప్రవచనముల ప్రకారముగా యూదులయొక్క వాగ్దానపు రాజు ఎక్కడ పుట్టునని అతడు వీరినడిగినాడు. లేఖానుసారముగా ఆ వాగ్దానపు శిశువు బేత్లెహేములో పుట్టునని ఆ యాజకులు అతనితో చెప్పిరి. హేరోదు ఆ జ్ఞానులయొద్దకు వెళ్ళి వారు ఆ నక్షత్రమును మొదట ఖచ్చితముగా ఎప్పుడు చూచిరో తనకు చెప్పమని అడిగినాడు. ఆ శిశువుయొక్క ఖచ్చితమైన పుట్టుక తేదీ కనుగొని అతనియొక్క వయస్సు అంచనా వేయు నిమిత్తమై హేరోదు ఈలాగున వారిని అడిగినాడు.

ఆ శిశువు ఏ పట్టణములో పుట్టునో ఆ వివరమును హేరోదు వారికి తెలియపర్చినాడు. "మీరు వెళ్ళి ఆ పసి బాలునికొరకై జాగ్రత్తగా వెదకుడి, మీరు అతనిని కనుగొనిన పిదప నేనుకూడా వెళ్ళి ఆయనను పూజించునట్లు ఆ వర్తమానమును నాకు మరలా చెప్పుడి" అని కూడా వారితో చెప్పినాడు.

ఆ జ్ఞానులు రాజప్రాసాదమును విడిచి బేత్లెహేము వరకు ఆ నక్షత్రమును వెంబడించిరి. వారు వెంబడించిన ఆ నక్షత్రము వారికి ముందుగా వెళ్ళి ఆ శిశువు ఉన్న ఇంటికి పైగా నిలిచెను. వారు ఇంటిలోనికి ప్రవేశించి ఆయన తల్లియైన మరియతో కూడ ఆ శిశువును చూచినవెంటనే వారు సాగిలపడి ఆయనను పూజించిరి.



వారు బంగారము, సాంబ్రాణి మరియు బోళము అనే విలువైన వస్తువులను కూడా ఆయనకు సమర్పించిరి.

ఆ జ్ఞానులు తూర్పున ఉన్న తమ దేశమునకు తిరిగి వెళ్ళుటకై ఆ ప్రాంతమును విడిచిపెట్టిరి. కాని, విడిచిపెట్టకముందు, హేరోదునొద్దకు తిరిగి వెళ్ళవద్దని, వారు శిశువును కనుగొనిన విధమును అతనితో చెప్పవద్దని స్వప్నమందు హెచ్చరింపబడిరి. కనుక వారు మరియొక మార్గమున తమ దేశమునకు తిరిగి వెళ్ళిరి.

వారు వెళ్ళిన పిదప యోసేపు మరియొక కల కనెను. హేరోదు ఆ శిశువును చంప వెదకుచున్నాడు గనుక వారు ఐగుప్తునకు పారిపోవలసినదిగా ఆ స్వప్నమందు దేవునిచే హెచ్చరింపబడెను. గనుక ఆ రాత్రియందే అతడు వారిని నిద్రలేపి తక్షణమే ఐగుప్తునకు పారిపోయిరి. హేరోదు మరణించునంతవరకు వారు ఐగుప్తులోనే ఉండిరి. "ఐగుప్తులోనుండి నేను నా కుమారుని పిలిచితిని" అని హోషేయ చెప్పిన ప్రవచనము యొక్క నెరవేర్పు యిది.

జ్ఞానులు తన్ను అపహసించిరని హేరోదు తెలిసికొని మిగుల ఆగ్రహించెను. రెండుసంవత్సరములలోపు మగపిల్లలనందరిని వధించాలని అతడు ఆజ్ఞాపించెను. బేత్లెహేములోను దాని సకల ప్రాంతములలో శిశువులందరిని చంపే గొప్ప వధ అది. కాని ఈ విషాదమును గూర్చి యూదా ప్రవక్తయైన యిర్మీయా ముందుగానే ప్రవచించినాడు.

హేరోదు చనిపోగానే, ఒక దేవదూత యోసేపునకు ప్రత్యక్షమై ఇశ్రాయేలునకు తిరిగి వెళ్ళమని చెప్పెను. హేరోదు కుమారుడు అతనికి మారుగా యూదాకు రాజైయున్నాడు గనుక యోసేపు కొంత కలవరపడినాడు. అందువలన అతడు పొరుగు రాష్ట్రమైన గలిలయలోని నజరేతు అను పట్టణములోనికి అతడు తన కుటుంబముతో వెళ్ళినాడు. యేసు తన బాల్యమును ఈ పట్టణములోనే గడిపినాడు. ఇది కూడా "ఆయన నజరేయుడు అనబడును" అను ప్రవచనము యొక్క నెరవేర్పు.

## మౌఖిక ప్రశ్నలు :

1. మరియ ఎవరు ?
2. దేవదూత ఎవరికి ప్రత్యక్షమై శిశువు పేరు ఏమి పెట్టాలని చెప్పెను?
3. జ్ఞానులు తూర్పునుండి యూదయకు ఎందుకు వచ్చిరి.
4. హేరోదు ఎందుకు యేసును కనుగొనాలనుకున్నాడు?
5. జ్ఞానులు హేరోదును కలవకుండా వేరొక మార్గమున తమ దేశమునకు వెళ్ళాలని ఎలా తెలుసుకున్నారు?
6. యూదుల యొక్క వాగ్దానపు రాజును హేరోదు ఎలా చంప ప్రయత్నించినాడు?
7. దేశమును విడిచి ఐగుప్తునకు పారిపోవాలని యోసేపు ఎలా తెలుసుకున్నాడు?
8. తిరిగిరావడం ఎప్పుడు క్షేమమని యోసేపు ఎలా తెలుసుకున్నాడు?
9. యూదయకు బదులుగా పొరుగు ప్రాంతమైన గలిలయ రాష్ట్రములోనికి యోసేపు తన కుటుంబమును ఎందుకు తీసుకువెళ్ళాడు?
10. యేసు తన బాల్యమును గడిపిన పట్టణము పేరు ఏమిటి?

# ఆత్మీయ సత్యాలు – పాఠము 1

## *మత్తయి 1-2*

1. **<u>దేవుడు నమ్మదగినవాడుగానుండి ఎల్లప్పుడూ తన వాగ్ధానాలను నెరవేరుస్తుంటాడు.</u>**

మొదటి స్త్రీ పురుషుల సృష్టినుండి, భూమి మీదకు తాను రక్షకుని పంపుతానని దేవుడు వాగ్దానము చేస్తున్నాడు. సంవత్సరాల తరబడి ఇది ఎలా జరుగుతుందోననే పూర్తి విషయాలతో దేవుడు తరచుగా అనేక మందితో అనేకసార్లు పదేపదే వాగ్దానము చేస్తూనే ఉన్నాడు. లేఖనాలు ప్రవచించిన విధంగానే యేసు నిశ్చయముగా భూమి మీదకు వచ్చినాడు. యేసు పుట్టుకతో నెరవేరిన కనీసం ఒక్క ప్రవచనమునైనా ఈ వృత్తాంతంలో మనము జ్ఞాపకము చేసుకుందాము.

దేవుడు మన పట్ల అదే రీతిలో నమ్మదగినవాడు. దేవుడు మన పట్ల



ఆయన సంకల్పము విషయమై చేసిన అనేక వాగ్ధానాలు బైబిలునందు కలవు. ఈ వాగ్ధానములు మరియు ప్రవచనములన్నింటిని దేవుడు నెరవేర్చగలడు. మనము లేఖనాలను చదివి మన జీవితాల పట్ల దేవుని వాగ్ధానాలను తెలుసుకొనుట మనకు ఎంతో ప్రాముఖ్యము.

2. **<u>బైబిలు దేవుని వాక్యము మరియు అందులోనిదంతయూ సత్యమే.</u>**

యేసు పుట్టుక మరియు జీవితము గురించిన అనేక సంక్షిప్త వివరణలను గూర్చి దేవుడు వేల సంవత్సరాలకు ముందే తన ప్రవక్తలద్వారా మాటలాడినాడు. ప్రవచించబడినట్లుగానే సమస్తము ఖచ్చితముగా జరిగినది.

3. **<u>దేవుడు సమస్తమును తన స్వాధీనమందుంచుకొనియున్నాడు.</u>**

ఆయన అద్భుతమైన లేదా అసహజ విషయాలు జరిగేటట్లు చేయగలడు. చేయబడిన అనేకమైన అసహజకార్యాలు లేదా సూచక క్రియలు ఈ వృత్తాంతములు కలవు. వాటిలో కనీసము ఒకటియైనా తెలుసుకుందామా?

4. **<u>దేవుడు మనుష్యులతో మాట్లాడును.</u>**

దేవుడు లోకమును సృజించినాడు గాని యిక్కడ జరిగేదానిని ఆయన పట్టించుకోడని కొందరు నమ్ముతారు. ఈ కథలో ఏవిధానంద్వారా దేవుడు మనుష్యులతో మాట్లాడినాడు? నేడుకూడా దేవుడు మనతో మాట్లాడుచున్నాడు. దేవునితో మనము వాస్తవ సంబంధమును ఎలా కలిగియుండవలెనో ఈ అధ్యాయము ద్వారా నేర్చుకుంటాము.

5. **<u>జరగబోయే ప్రతిదీ దేవునికి తెలుసు. కానీ కొన్నిసార్లు అయన తన దైవిక జ్ఞానముతో కొన్ని భయంకర విషయాలను జరుగునట్లు అనుమతిస్తాడు</u>**

యేసువలన తరకు భయమున్నదని భావించి హేరోదు వాగ్ధానపు రాజును చంపాలనుకున్నాడు. హేరోదు హృదయములోనున్న ఆ భయంకర దుష్టత్వము దేవునికి తెలుసు. నిస్సహాయులైన వందలకొలది పసిబిడ్డలను అతడు చంపబోతున్నాడని దేవునికి తెలుసు. అతని హృదయములోనున్న అవిధేయత మరియు తిరుగుబాటు వలన ఓ గొప్ప భీభత్సము సంభవించినది. నేడు కూడా మన జీవితాలలోని అవిధఏయత మరియు తిరుగుబాటుల వలన కొన్నిసార్లు అనేక భయంకరమైన సంగతులు జరుగుచున్నాయి. ఒకని దుష్టత్వమును బట్టి

మరియొకరు గాయపడినటువంటి తాజా ఉదాహరణలేమైనా నీకు తెలుసా?

6. **<u>మానవుడెన్నడునూ దేవునికి ఎదురుగా నిలబడి జయమొందలేడు.</u>**

హేరోదు వాగ్దానపు రాజును చంప అసమర్ధుడు. అతడు ఆ పనిని చేయుటకు గల ఏకైక మార్గము అనేక కుటుంబాలలో గొప్ప విషాదమును సృష్టించుటయే. నేడు, అనేక సమయాలలో దేవుని చట్టాలను ఆయన చిత్తమును ఎదిరించుటకు మనము ప్రయత్నిస్తాము. ఇది ఎప్పుడూ విషాదమును కలిగిస్తుంది. అలా కాకపోతే, మనచుట్టూ మనము బాధిస్తున్నవారికి దుఃఖము కల్గిస్తుంది. నీవెక్కడ తప్పుచేసి నీ జీవితంలోకి విషాదమును కల్గించుకున్న సమయమును నీవు ఆలోచించగలవా? ఇతరుల అవిధేయతను బట్టి నీవు గాయపడిన సందర్భమును నీజీవితంలో జ్ఞాపకం చేసుకోగలవా?

7. **<u>యాజకులు, మతసలహాదారులకు వాగ్దానపు రాజుకు సంబంధించిన లేఖనములు తెలుసు. కాని వారు యేసును చూడటానికి వెళ్ళలేదు.</u>**

అత్యంత మతాభిమానిగా ఉండడం సాధ్యమేనా, బైబిలును గూర్చి ఎక్కువగా తెలుసుకొనుటకు యేసుక్రీస్తును గూర్చి మరి ఎక్కువగా తెలిసికొనుటకు మతాసక్తి కలిగియుండుట సాధ్యమా. ఆలాగు సాధ్యము కావచ్చుగాని దానివలన తన హృదయంలో ఎన్నడూ ఆయనను వ్యక్తిగతంగా తెలిసికొనలేడు.

8. **<u>యేసు “దేవుడు మనకు తోడు”గా లేదా “ఇమ్మానుయేలు” దేవుడుగా ఉన్నాడు.</u>**

యెషయా ప్రవక్తద్వారా లేఖనములలో చెప్పబడిన ఈ మాటలను దేవదూత యోసేపునకు చెప్పెను. అనేకులు యేసు ప్రవక్తయని చెబుతారు. మరికొందరు ఆయన ఒక దేవదూత లేదా ఒక మంచి వ్యక్తి అని అంటారు. కాని ఆయన “దేవుడు మనకు తోడు” అని ఆయనను గూర్చి బైబిలు మనకు బోధిస్తుంది.

రాబోయే ఆరు వారాలలో, నిజలుగా యేసుక్రీస్తు ఎవరు మరియు ఆయన భూమి మీదకు తెచ్చిన **శుభవర్తమానము** ఏమిటి అనే విషయాలను తెలుసుకొనుటకు ప్రయత్నిద్దాము.



# యేసును గూర్చిన శుభవర్తమానము

*- క్రిష్టి ఎ.బ్రౌనర్*

## యేసు యొక్క బాప్తిస్మము - పాఠము-2

***మత్తయి 3-4***

“ పరలోక రాజ్యము సమీపించియున్నది, మారుమనస్సు పొందుడి ”
–మత్తయి *3:2*

**పునర్విమర్శ :**

1. యేసు యొక్క తల్లి పేరు ..................................................
2. యేసు పుట్టుకలోగల ఒక అద్భుతమేమనగా ఆయన .................. కు పుట్టినాడు.
3. క్రీస్తు పుట్టుకను గూర్చి పాతనిబంధనలలో అనేక విషయాలు చెప్పబడినవి. అందులో ఒకటి ఆయనకు ఇమ్మానుయేలు అను పేరు పెట్టుదురు. ఛ మాటకు అర్ధం “దేవుడు .................................. ”.
4. యేసును చంప ప్రయత్నించిన హేరోదు యూదయకు ........... అతడు బేత్లెహేము దాని సకల ప్రాంతములలో రెండు సంవత్సరములలోపు పిల్లనందరిని .................
5. యేసును కనుగొనుటకు వెళ్ళిన జ్ఞానులు ............. ను వెంబడించిరి. వీరు వారు వచ్చిన మార్గమునగాక వేరొక మార్గమున తమ ఇళ్ళకు తిరిగి వెళ్ళిరి. ఎందుకనగా హేరోదు యేసును ................ ప్రయత్నిస్తున్నాడని .......... ద్వారా దేవుడు వారిని హెచ్చరించినాడు.
6. యోసేపు మధ్యరాత్రిలో తన కుటుంబముతో ఐగుప్తునకు పారిపోయాడు.

ఎందుకనగా దేవుడు అతనికి ................. నందు హేరోదు యేసును .............. ప్రయత్నిస్తున్నాడని చూపించినాడు.

7. ....................... ద్వారా ఇశ్రాయేలునకు తిరిగి రావడం క్షేమమని యోసేపు ఎరిగియున్నాడు. కాని అతడు బేత్లెహేమునకు తిరిగి రాక ................. అనే పట్టణమునకు తన కుటుంబమును తీసుకువెళ్ళినాడు.

8. చరిత్రయంతటిలో ఆయన సమస్తమును జరిగించుచున్నాడు, అయితే నేడు కూడా ఆయన తన వాగ్ధానాలను ..................

9. అధిక దుష్టత్వము ఉన్నప్పటికి, మన ................ ఉన్నదానిని దేవుడు ఎరిగియున్నాడు.

10. బైబిలుగురించి ఎక్కువగా తెలిసిప్పటికీ, ఒక మతస్థునిగా ఉండడం సాధ్యమౌతుంది. కాని ఎన్నడూ ............................... వ్యక్తిగతంగా .....................

యూదయ అరణ్యములో కనుగొనబడిన ఒక వ్యక్తి ప్రకటించిన మాటలు ఇవి. ఇతడు ఒంటె రోమముల వస్త్రమును, తోలు దట్టిని ధరించినాడు. మిడుతలను, అడవి తేనెను ఆహారముగా తీసుకుంటున్నాడు. అతని పేరు బాప్తిస్మమిచ్చు యోహాను.

యొర్దాను నది చుట్టుప్రక్కల ప్రాంతమునుండి ఆయన మాటలు వినుటకు అనేకమంది అరణ్యములోనికి వచ్చుచుండిరి. ఆయన మాటలు విన్నతరువాత అనేకమంది తమ పాపములు ఒప్పుకొనుచు యొర్దాను నదిలో బాప్తిస్మము పొందిరి. సద్దూకయ్యులు మరియు పరిసయ్యులు అనబడే అనేకమంది మతనాయకులు అరణ్యములో ఏమి జరుగుచున్నది తెలుసుకొనుటకు అతనియొద్దకు వెళ్ళుచుండిరి. యోహాను వారిని చూచినప్పుడు "సర్ప సంతానము" అని వారిని సంబోధించినాడు. ఇంకా వారిని దేవునికి భయపడరని, తాము సద్భక్తిపరులు మరియు మతాసక్తిగలవారని తలచుదురని, తమ పాపముల విషయమై పశ్చాత్తాప పడవలసిన అవసరం తమకు లేదని వారు భావించుదరని యోహాను అన్నాడు.



యోహాను బోధించుచుండగా, యేసు వచ్చి తనకు బాప్తిస్మమివ్వమని యోహానును అడిగినాడు. తాను యేసునకు బాప్తిస్మమిచ్చుటకు యోగ్యుడను కానని తలంచి మొదట అతడు నిరాకరించెను. అయితే యేసు అతనిని బలవంతపెట్టగా వారిద్దరు యొర్దాను నీళ్ళలోకి ప్రవేశించిరి. యేసు నీళ్ళలోనుండి బయటకు రాగానే, పరిశుద్ధాత్మ పావురము వలె పరలోకమునుండి దిగి ఆయనపైకి వచ్చెను. అంతేకాకుండా "ఇదిగో, ఈయనే నా ప్రియకుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను" అను ఒక స్వరముకూడా పరలోకమునుండి విన్పించెను.

అటుతర్వాత అపవాది చేత శోధింపబడుటుకు పరిశుద్ధాత్మ యేసును అరణ్యములోనికి కొనిపోయెను. ఆయన నలుబది రాత్రింబవళ్ళు అన్నపానములు మాని ఉపవాసముండినాడు. ఆ నలుబది దినముల తర్వాత ఆయన మిక్కిలి ఆకలిగొన్నాడు. ఈ సమయములో సాతాను యేసును శోధించుటకు వచ్చినాడు.

అరణ్యములో యేసు ఎదుర్కొన్న మూడు శోధనల గురించి బైబిలు చెబుతుంది. మొదటి శోధనలో అపవాది యేసును రాళ్ళను రొట్టెలుగా మార్చమని, అప్పుడు ఆయన దేవుడనే విషయము ఋజువవుతుందని శోధించుటకు ప్రయత్నించినాడు. వ్రాయబడిన దేవుని వాక్యమునుపయోగించి యేసు సాతానుకు సమాధానము చెప్పాడు. రెండవసారి సాతాను ఆయనను దేవాలయము శిఖరమునకు తీసికొని వెళ్ళి అక్కడినుండి ఆయనను క్రిందికి దుముకుము, అప్పుడు నీవు దేవుని కుమారుడవని ఋజువవుతుంది అన్నాడు. అయితే యేసు మరలా వ్రాయబడిన దేవుని వాక్యమునుపయోగించి అపవాదికి బదులిచ్చినాడు. చివరిగా, మిగుల యెత్తయిన ఒక కొండమీదికి సాతాను ఆయనను తీసికొనిపోయి "నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసినయెడల వీటినన్నింటిని నీకిచ్చెదనని" ఆయనతో అనెను. యేసు వానికి సమాదానమిస్తూ "ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని చెప్పెను. అంతట అపవాది ఆయనను విడిచిపోగా, దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి.

అరణ్యమునుండి తిరిగి వచ్చిన తరువాత యోహాను చెరపట్టబడెనని యేసు

విని, బాల్యములో పెరిగిన నజరేతును విడిచి యూదయ ప్రాంతమైన గలిలయకు తిరిగి వెళ్ళి కపెర్నహోమునకు వచ్చెను. “జెబూలును దేశమును, నఫ్తాలి దేశమును, యొర్దానుకు ఆవలనున్న సముద్రతీరమున అన్యజనులు నివశించు కలిలయయు చీకటిలో కూర్చుండియున్న ప్రజలును గొప్ప వెలుగును చూచిరి. మరణ ప్రదేశములోను మరణచ్ఛాయలోను కూర్చుండియున్నవారికి వెలుగు ఉదయించెను” అని ప్రవక్తయైన యెషయా ద్వారా పలుకబడినది నెరవేరునట్లు ఈలాగు జరిగెను.

ఈ పట్టణమునుండియే యేసు తన బహిరంగ పరిచర్యను ప్రజల మధ్య ప్రారంభించినాడని బైబిలు మనకు బోధిస్తుంది. ‘‘పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడి” అనునదియే ఆయన ప్రకటించిన వర్తమానము.

## *మౌఖిక ప్రశ్నలు :*

1. బాప్తిస్మమిచ్చు యోహానును వర్ణించుము.
2. బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించిన వర్తమానమేమిటి?
3. తమ పాపములను ఒప్పుకొన్నవారికి బాప్తిస్మమిచ్చు యోహాను ఏమి చేసాడు?
4. బాప్తిస్మమిచ్చు యోహాను ఎందుకు యేసుకు బాప్తిస్మమిచ్చుటకు యిష్టపడలేదు?
5. యేసు ఏవిధంగా బాప్తిస్మము పొందినాడు?
6. నీళ్ళలోనుండి యేసు ఒడ్డునకు రాగానే ఏమి జరిగినది?
7. యేసు అరణ్యములోనికి ఎందుకు వెళ్ళినాడు?
8. నలుబది రాత్రింబగళ్ళు యేసు ఏమి చేసినాడు?
9. సాతాను శోధనలలో ఒకటి ఏమిటి?
10. శోధనల తర్వాత యేసుకు పరిచర్య చేయుటకు ఎవరు వచ్చిరి?
11. బాప్తిస్మమిచ్చు యోహాను చెరపట్టబడిన తర్వాత ఎవరు వచ్చిరి?
12. యేసు ప్రకటించిన వర్తమానమేమిటి? ఇదే వర్తమానమును ఎవరు ప్రకటించిరి?



# ఆత్మీయ సత్యాలు - పాఠము 2

### *మత్తయి 3-4*

1. బాప్పిస్మమిచ్చు యోహాను మరియు యేసు ప్రకటించిన వర్తమానము ఒకటే. “పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారు మనస్సు పొందుడి”.

   <u>మారుమనుస్సు పొందుటయనగా నీజీవితంలో పాపమునుండి మళ్ళుకొనుట. అంటే నీజీవితంపై సంపూర్ణాధిపత్యమును యేసుక్రీస్తునకిచ్చుట అని దీని అర్థము.</u>

   <u>పాపము అనగా దేవునికి మరియు ఆయన చట్టమునకు అవిధేయత చూపుటయే</u>

   ఒక వ్యక్తి మారుమనస్సు పొందుట అనేది చాలా కష్టమైన విషయమా? నీ ఉద్దేశ్యములో ఈ మాటయొక్క అర్థమేమిటి?

   గ్రోపు సభ్యులందరి మద్య ఈ అంశమును చర్చించుము; ప్రతి వ్యక్తి అభిప్రాయమును చెప్పుటకు అవకాశమును కలిగియుండనిమ్ము.

2. మత నాయకులు తమ మతమును బట్టి వారు మారు మనస్సు పొందనవసరము లేదని భావించినారు. తాము తగినంత మంచివారమని వారి తలంపు. యోహాను వీరిని సర్పము యొక్క కుమారులు అన్నాడు. చాలినంత మతస్థునిగా లేదా చాలినంత మంచివానిగా యుండి తాము మారు మనస్సు పొందవలసిన అవసరము లేదని భావించేవారు ఎవరైనా ఈ లోకంలో ఉన్నారా?

   <u>రోమా 3:23 నందు బైబిలు ఇలా చెబుతుంది, “అందరును పాపము చేసి దేవుడనుగ్రహి,చు మహిమను పొందలేక పోవుచున్నారు”.</u>

   తనయందు పాపములేని ఆమెగాని అతడుగాని ఎవరైనా ఈలోకమునందు ఉన్నారా? దేవుని ప్రవర్తనా ప్రమాణమునకు లేదా వైఖరికి ఎన్నడూ ఎదురు నిలవని వేదా అవిధేయత చూపని వారెవరైనా ఉన్నారా? ‘లేదు’ అని బైబిలు చెబుతుంది. మనందరిలో పాపము కలదని బైబిలు చెప్పే మాటతో నీవు ఏకీభవిస్తావా? ఈ

అంశముపై దేవుని వాక్యమును సవాలు చేయునట్లు ప్రతి ఒక్కరికి మరలా అవకాశమిచ్చునట్లు అనుమతించుట చాలా ప్రాముఖ్యము. నాయకునిగా వాదించవద్దు. ఎవరినీ వాదించనీయవద్దు. కాని వారి భావాలను తెలియజేయునట్లు వారిని అనుమతించుము.

3. యేసు బాప్తిస్మము పొందినాడు, కాని ఆయన దేవుడు గనుక ఎన్నడూ పాపము చేయలేదు. బాప్తిస్మము అనేది ఒక వ్యక్తిలోని పాపమును తీసివేయగల ఒక మతాచారము కాదు అనే విషయాన్ని ఇది మనకు తెలియజేస్తుంది. పాపమునుండి ఒకవ్యక్తిని పవిత్రపరచడమే బాప్తిస్మముయొక్క ఉద్దేశ్యము అయితే, యేసు బాప్తిస్మము పొందియుండేవాడే కాదు ఎందుకనగా ఆయన, దేవుడుయుండి, ఎన్నడూ పాపము చేయలేదు.

4. యేసు నీళ్ళలోనుండి వెలుపలికి రాగానే పరిశుద్ధాత్మ పావురము వలె ఆయన మీదికి దిగిరాగా తండ్రియైన దేవుడు "ఈయన నా ప్రియకుమారుడు ఈయనయందు నేనానందించుచున్నాను" అని పరలోకము నుండి మాటలాడెను. ఇక్కడ మనము త్రిత్వముయొక్క ముగ్గురు వ్యక్తులను చూచుచున్నాము. వారు ఎవరు? తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధాత్మ దేవుడు.

5. యేసు సాతానుచేత శోధింపబడుటకు అరణ్యములోనికి కొనిపోబడెను. సాతాను వాస్తవమైనవాడు. అతడు లోకములోనున్న ఒక ఆత్మ; దెయ్యములు అని పిలువబడే అతనిని వెంబడించే ఆత్మలతో పాటు అతడు మనలను దేవునికి అవిధేయులగునట్లు చేసి మన జీవితాలలోనికి నాశనమును తీసుకువస్తాడు. యేసును శోధించినట్లుగానే, సాతాను మనలను కూడా శోధిస్తాడు. కాని బైబిలు ఏమని చెబుతుందంటే మనము క్రీస్తువలె శోధనను జయించలేక అంతకుముందే మన హృదయాలలో నెలకొని ఉన్న పాపము అనగా దేవుని దుఃఖపరచే దుష్టత్వముచేత శోధింపబడుతుంటాము.

6. యేసు సముద్ర తీర ప్రాంతములలో జీవిస్తాడనీ, చీకటిలోను మరణచ్ఛాయలోను కూర్చుండియున్నవారికి ఆయన వెలుగుగా ఉంటాడని యెషయా ప్రవక్త ప్రవచించియున్నాడు.



మనమందరము క్రీస్తు లేకుండా చీకటిలోనేయున్నాము. కాని నీవు లేదా నీవు ప్రేమించే కొందరు మరణచ్ఛాయలో జీవిస్తున్నారు. కొందరు మత్తుమందుల వలన, మరికొందరు అనైతిక సంబంధాల ద్వారా, ఇంకా కొందరు హింసాప్రవృత్తులై అక్కడ తాము ఉన్నట్లు కనుగొన్నారు. చీకటిలోనున్న వారకి వెలుగిచ్చుటకు యేసు వచ్చాడు. మరియు మరణచ్ఛాయలో జీవిస్తున్నవారికి ఆయన విడుదలనిస్తాడు అని ఈ వచనము మనకు బోధిస్తుంది.

ఈ రోజు మన ప్రార్థన సమయములో, మరణచ్ఛాయలో జీవిస్తున్న మన ప్రియులకొరకు ప్రార్థన చేయుదము. యేసుక్రీస్తునందు వారు వెలుగును మరియు విడుదలను కనుగొందురుగాక.

# యేసును గూర్చిన శుభవర్తమానము

**క్రిష్టి ఎ.బ్రానర్**

## " యేసు చేసిన అద్భుతాలు"-పాఠము 3.

**మత్తయి 4-9**

**"నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేతును" మత్తయి *4:19***

## పునర్విమర్శ :

1. యేసు రాకడను గూర్చి యోసేపునకు ఎవరు చెప్పిరి, ఆయనకు "ఇమ్మానుయేలు" లేదా "దేవుడు మనకు తోడు" అని పేరు పెట్టుదురని ఎవరు అతనితో చెప్పిరి. యేసు మనకు తోడుగా ఉండు .................. అని ఇది మనకు బోధిస్తుంది.
2. పసిబాలుడైన యేసును చంపాలనుకున్నది ఎవరు? ఎందుకు? వారు .................... నకు పారిపోయినందువలన యేసు తప్పించుకున్నాడు.
3. యేసునకు బాప్తిస్మమిచ్చినదెవరు? యేసు బాప్తిస్మము పొందుటయను సత్యము మన జీవితాలలోని .................... బాప్తిస్మము పవిత్రపరచదు అనే విషయమును తెలియజేస్తుంది.
4. నీళ్ళలోనుండి యేసు ఒడ్డునకు రాగానే పరలోకమునుండి ఏదో ఒకటి పావురము వలె దిగివచ్చెను. మరియు పరలోకమునుండి ఒక స్వరము కూడా మాటలాడెను. ఆ పావురము ఎవరు? ఎవరి స్వరము పరలోకము నుండి మాటలాడినది?
5. పరిసయ్యులు చాలా మత నిష్టగలవారు కనుక తమ పాపముల విషయమై పశ్చాత్తాపపడవలసిన అవసరం తమకు లేదని భావించిరి. తన పాపములను



కప్పిపుచ్చుకొనుటకు ఒకడు లేదా ఒకామె మతనిష్టగా ఉంటే సరిపోతుందా? అది సాధ్యమేనా?

6. "మారుమనస్సు" అను మాటకు అర్ధమేమిటి?
7. పాపమనగా ఏమిటి?
8. అరణ్యములో యేసును ఎవరు శోధించిరి?
9. యేసు అర్యమును విడిచిన తరువాత ఎక్కడికి వెళ్ళినాడు?

ఆయన గలిలయ సముద్రతీరమున నడచుచూ, ఇద్దరు జాలరులయొద్దకు వచ్చి, వారిని పిలిచి, "నాయొద్దకు రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేతున"ని వారతో చెప్పెను. వెంటనే వారు తమ వలలు విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి. ఆ దినమున యేసు తన మొదటి నలుగురు శిష్యులైన పేతురు, అంద్రెయ, యాకోబు మరియు యోహానులను పిలిచినాడు. వారందరూ జాలరులు.

యేసు వారి సమాజమందిరములలో బోధించుచూ దేవుని రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచూ, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచు గలిలయయందంతట సంచరించెను. ఆయన వెళ్ళిన ప్రతిచోట బహుజన సమూహములు ఆయనను వెంబడించెను.

ఒక కుష్ఠరోగి వచ్చి ఆయనకు మ్రొక్కి, "ప్రభువా నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవు" అని యేసును పిలిచి అడిగినాడు. అందుకాయన "నాకిష్టమే శుద్ధుడవు కమ్మ"ని చెప్పగా తక్షణమే ఆ కుష్టురోగి శుద్ధుడాయెను.

రోమా సైన్యపు శతాధిపతియొకడు యేసునొద్దకు వచ్చి పక్షవాయువుతో బాధపడుచున్న తన దాసుని స్వస్థపరచవలసినదిగా ఆయనను వేడుకొనెను. తన దాసుని స్వస్థపరచగల శక్తి యేసునకున్నదని అతడు నమ్మినాడు. అనేకులు వచ్చి పరలోకరాజ్యమునందు కలిసి భుజించుదురని యేసు చెప్పెను. ఆ గడియలోనే అతని దాసుడు స్వస్థత పొందెను.

మరియొక సమయమున, సముద్రమునకు అద్దరిన దయ్యములు పట్టిన ఇద్దరు మనుష్యులుండిరి. వారు చాలా బలము కలిగి ఉగ్రులైనందున ఎవరును వారిని పట్టి బంధింపలేకపోయిరి. పైగా వారున్న మార్గమున ఎవరును వెళ్ళలేకపోయిరి. వారు సమాధులలో వాసము చేయుచుండిరి.

వారు యేసును చూచి, "యేసూ, దేవుని కుమారుడా, నీతో మాకేమి? కాలము రాకమునుపే మమ్మును బాధించుటకు ఇక్కడికి వచ్చితివా?" అంటూ ఆ దెయ్యములు కేకలు వేసెను.

వారికి దూరమున ఒక గొప్ప పందుల మంద మేయుచున్నది. "నీవు మమ్మును వెళ్లగొట్టనయెడల ఆ పందుల మందలోనికి పోనిమ్మ"ని ఆ దెయ్యములు ఆయనను వేడుకొనెను. యేసు వాటిని "పొమ్ము" అనగానే తక్షణమే ఆ దెయ్యములు ఆ మనుష్యులను వదలిపెట్టి ఆ పందులలోనికి ప్రవేశించెను. ఆ పందులు దయ్యములు పట్టినవై చంచలమైపోయెను. అవి ఆ ప్రాంతమునుండి సముద్రములోనికి వడిగా పరుగెత్తికొనిపోయెను. పందులన్నియు మునిగిపోయెను.

వాటిని మేపుచున్నవారు పరుగెత్తికొనిపోయి పట్టణములోనికి వెళ్ళి యేసు చేసిన కార్యములను, ఆ దయ్యములు పట్టినవారి సంగతియు ఆ పట్టణస్థులకు తెలిపిరి. ఆ పట్టణస్థులందరు వచ్చి తమ ప్రాంతములను విడిచిపొమ్మని యేసును వేడుకొనిరి.

ఆయన దోనెయెక్కి సముద్రము దాటి తన స్వంత పట్టణములోనికి ప్రవేశించెను. ఇది జరిగిన తరువాత ఆయన మత్తయి అను ఒక మనుష్యుని కలుసుకొనెను. మత్తయి సుంకపు గుత్తదారుడుగా ప్రభుత్వము తరపున పని చేయువాడు. యేసు అతనితో నన్ను "వెంబడించుమ"ని చెప్పగా వెంటనే అతడు లేచి ఆయనను వెంబడించెను.

ఆ రాత్రి యేసును ఆయన శిష్యులును సుంకరులతోను ఆ పట్టణములోని ప్రజలచే పాపులని యెంచబడినవారితోను భోజనమునకు కూర్చుండిరి. మతపెద్దలు, పరిసయ్యులది చూచి "మీ బోధకుడు సుంకరులతోను పాపులతోను కలిసి యెందుకు



భోజనము చేయనున్నాడని ఆయన శిష్యులనడిగిరి.

అయితే యేసు ఈ మాట విని "రోగులకేగాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదుగదా. అయితే నేను పాపులను పిలువ వచ్చితినిగాని నీతిమంతులను పిలువరాలేదు. గనుక కనికరమునే కోరుచున్నాను గాని బలిని కోరను అను వాక్యభావమేమిటో మీరు శెళ్ళి నేర్చుకొనుడి" అని ఆ పరిసయ్యులకు సమాధానము చెప్పెను.

## మౌఖిక ప్రశ్నలు :

1. యేసుయొక్క మొదటి శిష్యుల వృత్తి ఏమిటి?
2. నన్ను వెంబడించుడి అని యేసు వారిని పిలిచినప్పుడు వారేమి చేయుచున్నారు?
3. యేసు గలిలయలోని ప్రతి ప్రాంతమునకు వెళ్ళుచుండగా జనసమూహములు ఆయనను వెంబడించుచుండిరి. అట్టి ఏకాగ్రతను తనవైపు మళ్ళించుట కొరకు ఆయన ఏమి చేయుచున్నాడు?
4. మత్తయి సువార్తలో వ్రాయబడిన మొదటి స్వస్తత ఏది?
5. రోమా అధికారియొక్క దాసునికి గల సమస్య ఏమిటి?
6. దెయ్యములు పట్టినవారు ఎక్కడ నివశించుచుండిరి? వీరు ఎటువంటివారు?
7. యేసును చూడగానే ఆ దెయ్యములు ఏమి చేసినవి?
8. మనుష్యులను వదలిపెట్టగానే ఆ దెయ్యములకేమి సంభవించినది?
9. పందులకేమి జరిగినది?
10. పందుల యజమానుల యొక్క ప్రతిస్పందన ఎలా ఉంది?
11. మత్తయి ఎటువంటి వ్యక్తి?
12. ఎటువంటివారితో కలిసి యేసు భోజనము చేసాడు?
13. దీనిని గురించి పరిసయ్యుల ఆలోచన ఏమిటి?
14. యేసు పరియ్యులకిచ్చిన సమాదానమెట్టిది?

# ఆత్మీయ సత్యాలు – పాఠము 3

## *మత్తయి 4-9*

1. ప్రజల మధ్య ఎటువంటి తేడాను యేసు చూపలేదు.

♦ యేసు యొక్క మొదటి శిష్యులు జాలరులు, ఎట్టి విద్యార్హతలు లేని సామాన్యులు.

♦ కుష్ఠురోగి, తనయొక్క చర్మవ్యాధినిబట్టి కురూపియై, తృణీకరించబడి సమాజమునుండి వెలియేయబడినవాడు.

♦ రోమా సైనికుని దాసుడు డబ్బులేని లేదా సమాజములో ఎట్టి స్థానములేని ఒక కుంటివాడు.

♦ మత్తయి ఒక సుంకరి. బహుశా ధనవంతుడేగాని అవినీతిపరుడైన దొంగ.

♦ దెయ్యములు పట్టినవారు తమ పట్టణస్థులచే తీవ్రముగా తృణీకరింపబడిరి. వారి పట్టణస్థులు వీరు స్వస్థత పొందడము కంటె ఆరోగ్యముగానున్న పందులనే కోరుకున్నారు. వారు నిజానికి సమాధులలో వాసము చేసిరి.

కాని వీరందరు యేసునకు ప్రాముఖ్యమైనవారు మరియు విలువైనవారు. నీవు దేవుని దృష్టిలో యోగ్యమైన మరియు విలువైన వ్యక్తివి. నీకతము, నీ ఆర్థిక విషయాలు, నీరూపము లేదా సమాజములో నీ స్థానము ఇవేమీ దేవునికి అవసరము లేదు.

2. మన రోగములను స్వస్థపరచే అధికారము యేసునకు గలదు. ఈ కథలో స్వస్థతనొందిన మనుష్యుల ఉదాహరణములేమిటి?

3. ప్రతి ఆత్మ లేదా దెయ్యముపై యేసునకు అధికారము గలదు. ఆత్మలు లేదా దెయ్యములు పట్టిన మనుష్యులుందురు. చాలా సార్లు మంచిపనులు చేయ వారు ప్రయత్నిస్తుంటారు. కాని వారికి సంభవించబోయేది వారికి తెలియకముందే, ఈ దెయ్యములు వారి ప్రాణములను తీసుకుంటాయి. వారు ఈ దెయ్యములను అనుసరిస్తూ వాటిచే బాధింపబడుతూ వుంటారు. అవి ఎన్నడూ వారిని ఒంటరిగా వదిలిపెట్టవు. తమ జీవితాలనుండి ఈ దెయ్యములను వెళ్ళగొట్టే అధికారము



వీరికి లేదు. లోకములోని ప్రతి ఆత్మ మరియు దెయ్యముపై యేసునకు అధికారము గలదు. యేసుక్రీస్తు ద్వారా మాత్రమే మనము దురాత్మలనుండి విడుదల పొందగలము.

4. దుష్కీర్తిగలవారిని యేసు ప్రేమించుచున్నాడ, పాపులనందరిని ఆయన అంగీకరించుచున్నాడు. యేసు మనుష్యులను శిక్షింపడు, కాని ప్రతి వ్యక్తిని మారుమనస్సు పొంది పాపక్షమాపణ పొందేలా చేయాలని ఆయన ఇచ్ఛయించుచున్నాడు.

5. మతపెద్దలు లేదా పరిసయ్యులు వారి పాపముల విషయమై పశ్చాత్తాపపడలేదు. కాని యేసుతో కలిసి భోజనము చేయుచున్న ఇతర పాపులకంటె తాము మంచివారమని భావించినారు. మంచిది ఏమిటి? క్షమింపబడిన పెద్దపాపిగా ఉండుటయా, లేక పశ్చాత్తాపపడుటకు అంగీకరింపక కొన్ని పాపములు కలిగిన వ్యక్తిగా ఉండుటయా? ఏది మంచిది?

**క్షమింపబడిన ఒక పెద్ద పాపిగా ఉండుటయే చాలా మంచిది.**

మనమున్న రీతిలోనే యేసు మనలను అంగీకరిస్తున్నాడు, ప్రేమిస్తున్నాడు. మనము ఒకవేళ భయంకర పాపులమో, పేదలమో, తక్కువ విద్యగలవారమో, అనేక సమస్యలతో చిక్కుకున్నవారమో లేదా శరీర సంబంధమైన రోగాలతో బాధపడుచున్నవారమో ఇవేమీ ఆయనకు అక్కరలేదు. ఆయన దృష్టిలో మనమందరమూ ఏకరీతిగానే యున్నాము. మనము మారుమనస్సు పొంది ఆయనను వెంబడించటమే మనకు ప్రాముఖ్యమైన సంగతి.

# యేసును గూర్చిన శుభవర్తమానము

క్రిష్టి ఎ.బ్రానర్

## " యేసు చేసిన అద్భుతాలు"-పాఠము 4.

**మత్తయి 10-16**

"కనికరమునే కోరుచున్నాను గాని బలిని నేను కోరను" మత్తయి *12:7*

**పునర్విమర్శ :**

1. యేసు .......................... పేరుగల యూదా స్త్రీకి పుట్టినాడు.
2. తూర్పుదేశపు జ్ఞానులు ............... వెంబడించినందున యేసును కనుగొన సమర్ధులైరి.
3. జ్ఞానులు మరియొక మార్గమున తిరిగి వెళ్ళమని ....................... నందు దేవునిచే హెచ్చరింపబడినందున వారు తిరిగి హేరోదు రాజప్రాసాదమునకు వెళ్ళలేదు.
4. బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ప్రకటిస్తూ తమ పాపములు ఒప్పుకొన్నవారికి ...................... ఇచ్చుచుండెను.
5. "మారుమనస్సు" అను మాటకు అర్థమేమిటి?
6. యేసు బాప్తిస్మము పొందినపుడు, .......................... పావురము వలె భూమిపైకి దిగివచ్చెను. మరియు ఆకాశమునుండి ఒక స్వరము పలికెను. దేవుని యొక్క ముగ్గురు వ్యక్తులను ఘది మనకు వివరిస్తుంది. ...................... దేవుడు, ...................... దేవుడు మరియు ........................... దేవుడు. దీనినే మనము త్రిత్వము అంటాము.
7. అరణ్యములో యేసు ..................... చే శోధింపబడెను.
8. వృత్తిరీత్యా యేసు యొక్క మొదటి శిష్యులు........................



9. దెయ్యములు పట్టిన యిద్దరు మనుష్యులను యేసు ఎదుర్కొనినాడు. వీరికి యేసు ఎలా సహాయము చేసినాడు? యేసు చేసినదానికి పట్టణస్థులు ఎలా స్పందించినారు?
10. యేసు ఎటువంటివారితో భోజనము చేసినందున పరిసయ్యులు ఆయనను విమర్శించిరి?
11. మారుమనస్సు పొందిన ఒక పెద్ద పాపిగా ఉండుట మంచిదా? లేదా మార్పు చెందని హృదయముతో కొన్ని పాపములను కలిగిన వ్యక్తిగా ఉ,డుట మంచిదా?

యేసు తనకు శిష్యులుగా ఉండుటకై పండ్రెండు మందిని పిలిచినాడు. అనగా వారు ఆయనకు సమీపముగా ఉండుటకుమరియు ఆయనచే శిక్షణ పొందుటకు పిలువబడినారని అర్థము. దురాత్మలపైన మరియు సకలవిధములైన రోగములను స్వస్థపరచుటకు ఆయన వారికి అధికారమిచ్చినాడు. వారు ఉచితముగా పొందినారు గనుక ఉచితముగా ఇయ్యుమని ఆయన వారితో చెప్పెను. బయటకు పంపబడినవారిలో యూదా ఇస్కరియోతు కూడా ఉన్నాడు.

యూదులు మారుమనస్సుపొంది యేసుక్రీస్తునందు విశ్వాసముంచునట్లుగా వారిని పిలుచుటకు యేసు తన శిష్యులను ఇశ్రాయేలీయుల ప్రతి పట్టణములోనికి పంపెను. "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి తెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును ఎరుగనందును" అనే సందేశముతో యేసు వారిని పంపెను.

యేసుకూడా బోధిస్తూ, ప్రకటిస్తూ, సకల వ్యాధులను స్వస్థపరుస్తూ గలిలయయందంతట సంచరించెను. ఆయనతో ఎక్కువ కాలము గడిపిన గలిలయులు ఆయన వర్తమానమును నిరాకరించిరి. ఆయన తన బహిరంగ పరిచర్యను ప్రారంభించిన కపెర్నహూము పట్టణము ఆయనను తృణీకరించెను. దీనిని యేసు తన తండ్రితో మాట్లాడుటకు వెళ్ళెను. ఆయన పలికిన మాటలు ఇవే:

"తండ్రీ ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగు చేసి పసిబాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నాను. అవును తండ్రీ, ఈలాగు చేయుట నీదృష్టికి అనుకూలమాయెను. సమస్తమును నా తండ్రిచేత నాకప్పగింపబడియున్నది. తండ్రిగాక యెవడును కుమారుని ఎరుగడు; కుమారుడు గాకను, కుమారుడెవనికి ఆయనను బయలుపరచనుద్దేశించునో వాడు గాకను మరి యెవడును తండ్రిని యెరుగడు. ప్రయాసపటి భారము మోసికొనుచున్న సమ్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను దీన మనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తుకొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి"

ఈ మాటలు పలికిన తరువాత, సబ్బాతు దినమున యేసు తన శిష్యులతో కూడ గోధుమ చేలలో పడి వెళ్ళుచుండెను. ఆయన శిష్యులు ఆకలిగొని, ఆగి, కొన్ని గోధుమ వెన్నులు త్రుంచి తినిరి.

పరిసయ్యులు, మతపెద్దలని జ్ఞాపకముంచుకొనుము. వారు దీనిని చూచి, సబ్బాతు దినమున పనిచేయుట యూదా ధర్మశాస్త్రమునకు విరోధమని నిందించిరి. "కనికరము నే కోరుచున్నాను గాని బలిని నేను కోరను" అని లేఖనములు చెప్పుచున్నవి గనుక దేవుని ధర్మశాస్త్రమును వారింక గ్రహింపకయున్నారని యేసు వారితో చెప్పెను.

గోధుమ చేలలోనుండి యేసును ఆయన శిష్యులును యూదుల సమాజమందిరములోనికి వెళ్ళి ఊచచెయ్యిగలవానినొకనిని చూచిరి. యేసు అతనిని చెయ్యి చాపమని చెప్పి సబ్బాతు దినమున ఆ సమాజమందిరములో అతనిని బాగు చేసెను.

అంతట పరిసయ్యులు మిగుల కోపించి, ఆ స్థలమును విడిచివెళ్ళి, ఆయనను ఏలాగు సంహరింతుమా అని ఆయనకు విరోధముగా ఆలోచన



చేయుటకు కూడుకొనిరి. యేసు వారి ఆలోచనలనెరిగినవాడై అక్కడినుండి వెళ్ళిపోయెను. బహుజనులాయనను వెంబడించిరి. ఆయన వారినెల్లను స్వస్థపరచుచూ తన్ను ప్రసిద్ధి చేయవద్దని చెప్పెను.

యేసు ఈ ప్రాంతములో మరియెక్కువ కాలము బోధిస్తూ ప్రజలను వారి రోగములనుండి స్వస్థపరచుచుండెను. రెండుసార్లు జనులు అరణ్యములోనికి ఆయనను వెంబడించి ఆహారము తినడము కూడా మరచిపోయి ఎక్కువ సమయము ఆయన మాటలు వింటూ గడిపిరి. రెండుసార్లు ఏడు రొట్టెలు మరియు కొన్ని చిన్న చేపలకంటె తక్కువ కాకుండా తీసికొని నాలుగు వేలమందికి పంచిపెట్టెను.

ఆయన ఇంకా గలిలయలో పనిచేయుచూ తాను త్వరలో యెరూషలేమునకు వెళ్ళుచున్నాని, అక్కడ భయంకరమైన విషయాలు జరుగుతాయని తన శిష్యులకు తేటగా వివరించినాడు. యూదా పతపెద్దలు తనను అనేక విధాలుగా శ్రమపెడతారని, ఆయన చంపబడి మూడవ దినమున తిరిగి లేతునని వారితో చెప్పెను.

## మౌఖిక ప్రశ్నలు :

1. యేసు తన శిష్యులకు అప్పగించిన పని ఏమిటి?
2. మనుష్యుల యెదుట ఆయనను ఒప్పుకొనిన వారికి మరియు మనుష్యుమ యెదుట ఆయనను ఒప్పుకొనని వారికి ఆయన ఏమి చేస్తానని యేసు చెప్పెను?
3. గలిలయలోని ఇతర పట్టణస్థులవలె, యేసు అనేక సూచక క్రియలను జరిగించిన కపెర్నహూము వారకు కూడా ఆయన వర్తమానమునకు ఎలా స్పందించినారు?
4. ప్రయాసపడి భారము బోసికొనుచున్న సమస్త జనులను తనయొద్దకు రమ్మని యేసు సెలవిచ్చెను. వీరికి ఏమి చేయుదునని యేసు వాగ్దానము చేసెను?
5. యేసును, ఆయన శిష్యులును గోధుమ చేలలో ఎందుకు ఆగిరి?
6. గోధుమ వెన్నులను త్రుంచగా ఎందుకు పరిసయ్యులు యేసును విమర్శించిరి?

7. యేసు ఊచ చెయ్యిగలవానిని స్వస్థపరచినప్పుడు పరిసయ్యులెందుకు ఆయనకు విరోధులైరి?
8. యూదా మత పెద్దలు ఏకమై ఆలోచనలు చేయుటలోగల ఉద్దేశ్యమేమి?
9. కొన్ని సంగతులు ఆయన విషయములో జరుగబోవుచున్నట్లు యేసు తన శిష్యులకు చెప్పెను. ఆయన చెప్పిన ప్రవచనము ఏమిటి?

## ఆత్మీయ సత్యాలు - పాఠము 4

### *మత్తయి 10-16*

1. మనుష్యుల యెదుట యేసునామమును ఒప్పుకొనువారిని తన తండ్రియెదుట ఆయన ఒప్పుకొనును. కాని మనుష్యుల యెదుట ఆయనను ఎరుగనను వారిరి పరలోకమందున్న తన తండ్రియెదుట ఆయనకూడా యెరుగననెను.
2. ఆయననుండి సూచకక్రియలను కోరుచూ అనేకులు ఆయనను వెంబడించిరి. కాని వారు ఆయనతో సంబంధాన్ని ఆశించలేదు, వారు ఆయన మాటలకు విధేయత చూప యిష్టపడలేదు. తమ పాపముల విషయమై పశ్చాత్తాపపడుటకు వారిష్టపడలేదు. దేవుని కనికరము ద్వారా కేవలము లబ్దిపొందాలని మాత్రమే వారు ఆశించినారు. నేడుకూడా అట్టివారు అనేకులు ఉన్నారు కారా? అలాంటివారిని ఎవరినైనా నీవు ఎరుగుదువా?
3. తండ్రియొద్దకు ప్రవేశమార్గము యేసుక్రీస్తు మాత్రమే మరియు దేవునియొద్దకు వచ్చువారు క్రీస్తుద్వారా మాత్రమే రావలెను. యేసుక్రీస్తు తప్ప దేవునికి విజ్ఞాపన చేయు విజ్ఞాపనకర్త మరియొకరు లేరు. దేవుడు ఒక్కడే, దేవునిని చేరుటకు మార్గము ఒక్కటే. ఆ మార్గము యేసుక్రీస్తేయని బైబిలు బోధిస్తుంది.

   యేసుక్రీస్తుతోపాటు ఇతర విజ్ఞాపనకర్తల ద్వారా దేవునికి ప్రార్ధన చేయవచ్చుని నీవు బోధింపబడియుండవచ్చును. ఎవరు ఛ ఇతర విజ్ఞాపనకర్తలు. వారు దేవుళ్ళా, ప్రవక్తలా మరియు గతకాలములోని సత్పురుషులా? బైబిలు తెలియజేయునదేమనగా వారు సత్పురుషులైయుండవచ్చును గాని దేవుళ్ళు మాత్రము కారు. దేవునికి నరులకు మధ్య యేసుక్రీస్తు ఒక్కడే విజ్ఞాపనకర్త అని బైబిలు చెప్పేదానితో నీవు ఏకీభవిస్తావా?



4. యేసు మన భారములను మరియు చింతలను యోయనాశిస్తున్నాడు. ఆయన సాత్వీకుడు మరియు దీన మనస్సు కలవాడు. మనము మోయుభారములనుండి మనకు ఉపశమనం కలిగించాలని ఆయన కోరుచున్నాడు. మనము ఆయన కాడిని మోయనంగీకరిస్తే, మరియొకవిధంగా చెప్పాలంటే మన జీవితాలలో ఆయన ఆధిపత్యాన్ని లేదా నాయకత్వాన్ని అంగీకరిస్తే మనమ ప్రాణములకు విశ్రాంతి దొరుకుతుంది.
5. మన భౌతిక అక్కరల విషయమై ఆయన శ్రద్ధకలిగియున్నాడు. శిష్యులు ఆకలిగొనియున్నారు, యేసు వారికి ఆహారము దయచేసినాడు. అయితే ఇది పరిసయ్యులకు కోపము పుట్టించి తనను శ్రమ పెడతారని ఆయనకు తెలుసు. విశ్వమునకు సృష్టకర్తయైన దేవుడు మనలోని ప్రతి ఒక్కరి భౌతిక అక్కరల విషయమై చింతించుచున్నాడు.

   "కనికరమునే కోరుచున్నాను గాని బలిని నేను కోరను" "బలి" అను మాటను నీవేమని అర్థము చేసుకుంటున్నావు? దేవుని దయను పొందుట లేదా పాపక్షమాపణ పొందుటకు దేవునికి బలులర్పించాలని మతనాయకులు నీకు బోధించలేదా? ఆయనకు బలులర్పించుటద్వారా నీవు దేనినైనా నిరూపించుకోవాలని దేవుడు ఎదురు చూడడం లేదని నమ్మడం నీకు కష్టంగా లేదా? దేవుడు మానవులర్పించే బలులద్వారా సంతోషించేవాడు కాదని యేసు పరిసయ్యులకు వివరించ ప్రయత్నించడం ఇది రెండవసారి. కాని మతస్థులకు ఈ సత్యాన్ని అంగీకరించడం తరచుగా కష్టమనిపిస్తుంది. దేవుని కోపమును తప్పించుకొనుటకు లేదా ఆయన దయను పొందుటకు మనము ఏదో ఒకటి చేయాలని సర్వమతములు బోధించుచున్నవి. అనేకమంది తాము చేసిన మ్రొక్కుబడులను తిరిగి దేవునికి చెల్లించుటకు, తమ గత పాపముల కొరకు లేదా దేవునికి విధేయత చూపించుట కొరకు అనేకమైన కష్టతరకార్యములు చేస్తుంటారు. కానీ ఇవేమీ దేవునికి పనికిరావని నిరూపించబడినది. ఆయన మనతో సంబంధము కలిగియుండాలని ఆశిస్తున్నాడు. ఆయన మనపు కనికరము చూపాలని యిచ్ఛయించుచున్నాడు. ఆయన మన

బలులను కోరడం లేదు. అనేక విషయాలలో ఆయన శ్రమపడి మరణించి తిరిగి మూడవ దినమున మృతులలోనుండి తిరిగి లేస్తానని యేసునకు తెలియును. ఇదంతయూ దేవుని ప్రణాళికలో భాగమే. ఇది తన శిష్యులకు వివరించుటకు ఆయన ప్రయత్నించినాడు గానీ ఆయన ఎందుకు చనిపోయి పునరుత్థానుడవుతాడనే విషయాన్ని వారు గ్రహించలేకపోయిరి.

ఈ అధ్యయనములోని చివరి మూడు పాఠాలలో యేసుయొక్క మరణ పునరుత్థానముల ప్రాముఖ్యత గురించి గ్రహించబోవుచున్నాము. ఈ అసమాన సంఘటన నిరంతరము ప్రంచ చరిత్రను మార్చివేసినది. ఈ ఒక్క సంఘటన పాప బంధాలను త్రెంచి మన జీవితాలను మార్చగల శక్తిని కలిగియున్నది.



# యేసును గూర్చిన శుభవర్తమానము

**క్రిష్టి ఎ.బ్రానర్**

## "యేసును అప్పగించుట"-పాఠము 5

**మత్తయి 20-26**

**"యేసు యెరూషలేమునకు వెళ్ళనైయున్నపుడు ఆయన పండ్రెండు మంది శిష్యులను ఏకాంతముగా తీసికొనిపోయి, మార్గమందు వారితో యిట్లనెను. ఇదిగో యెరూషలేమునకు వెళ్ళుచున్నాము. అక్కడ మనుష్యకుమారుడు ప్రధాన యాజకులను శాస్త్రులకు అప్పగింపబడును. వారాయనకు మరణశిక్ష విధించి ఆయనను అపహసించుటకును సిలువ వేయుటకును అన్యజనులకు ఆయనను అప్పగింతురు. మూడవ దినమున ఆయన మరల లేచును" మత్తయి *20:17-19***

### పునర్విమర్శ :

1. యేసు ...................... పేరుగల కన్యకకు జన్మించెను.
2. ఆయన తండ్రి ...................... ఐగుప్తునకు పారిపొమ్మని స్వప్నమందు దేవునిచే హెచ్చరింపబడెను. ఎందుకనగా హేరోదు రాజు యేసును కోరుచుండెను.
3. బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ప్రకటించుచూ తమ పాపములు ........................ వారికి బాప్తిస్మమిచ్చుచుండెను.
4. యేసు ఎటువంటి ........................ కలిగియుండలేదు కాని తనకు బాప్తిస్మము యివ్వమని యోహానును అడిగెను.
5. "మారుమనస్సు" అను మాటకు అర్థమేమిటి?
6. బాప్తిస్మము పొందిన తర్వాత .......................... పావురము వలె దిగివచ్చెను మరియు "ఈయనే నా ...................... ఈయనయందు

నేనానందించుచున్నాను" అని ఒక స్వరము ఆకాశమునుండి పలికెను.

7. అరణ్యములో యేసు ..................... చే శోధింపబడెను.

8. యేసు .................. పట్టిన ఇద్దరు మనుష్యులను ఎదుర్కొనినాడు. దెయ్యములను .......................... అధికారము తనకు కలదని యేసు చూపించినాడు.

9. అనేక పాపములతో గొప్ప పాపియేగాని పశ్చాత్తాపపడిన వానిగా ఉండుటయా లేక కొన్ని పాపములతోనున్న వ్యక్తిగా ఉండుటయా లేదా ఎన్నడూ పశ్చాత్తాపపడని వ్యక్తిగా ఉండుటయా ఏది మంచిది?

10. మనుష్యుల యెదుట నీవు ఆయనను ఒప్పుకొనినయెడల నిన్ను పరలోకమందున్న .......................... ఎదుట ................. అని యేసు చెప్పెను.

11. అనేకమంది గలిలయులవలె కపెర్నహూము పట్టణస్థులుకూడా దేవుని వాక్యమును ............................ యేసు చేసిన అనేక అద్భుతాలను బట్టి వారు ఆయనను వెంబడించాలనుకున్నారు

12. వారు తమ పాపముల విషయమై పశ్చాత్తాప పడలేదు. మరలా "పశ్చాత్తాపము" అనే మాటకు అర్థమేమిటి?

13. ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తజనులకు ...................... ఇత్తునని యేసు చెప్పెను. ఎందుకనగా ఆయన కాడి.......................

14. యేసు ఊచచెయ్యి గలవానిని స్వస్థపరచడం పరిసయ్యులకు ఇష్టంలేదు ఎందుకనగా అది ..................... దినము. మరియు ..................... దినమున పనిచేయుట ధర్మశాస్త్రమునకు విరోధము.

15. యేసు .................. పరిసయ్యులు ఆలోచన చేసిరి.

16. తనను చంపుటకు పరిసయ్యులు ఆలోచన చేయుచున్నారని యేసునకు తెలియును. అయినప్పటికి ఆయన ఇంకా రెండు ....................... మరియు కొన్ని ............................ ఆశీర్వదించి నాలుగువేలమందికి పైగా ఆహారము పెట్టుట అనే సూచకక్రియలతో పాటు అనేకము



చేయుచుండెను.

యేసు తన శిష్యులతోకూడ గలిలయనుండి యెరూషలేమునకు ప్రయాణమైనాడు. ఆయన యెరూషలేము ప్రవేశించుచుండగా, యేసు తన యిద్దరు శిష్యులతో యెదుటనున్న గ్రామమునకు వెళ్ళి కట్టబడియున్న యొక గాడిదను మరియు గాడిదపిల్లను తోలుకురమ్మని చెప్పెను. అది ఆయనకు కావలసియున్నదిన చెప్పాడు. వారు దీసుకురాగా ఆయన దానిపై ఎక్కి కూర్చుని యెరూషలేములోనికి ప్రవేశించెను.

ఆయన మహిమతో జయధ్వనులతో ప్రవేశించెను. వీధులకు రెండువైపులా గొప్ప జన సమూహము ఆయన చుట్టు చేరెను. అనేకమంది ప్రజలు తివాచీలా ఉండునట్లు తమ బట్టలు రోడ్డుపై పరచిరి. దానిపై ఆయన పట్టణములోకి ప్రవేశించెను. కొందరు ఖర్జూర మట్టలు విరిచి ఆయనను ఘనపరచునట్లుగా రోడ్డువెంబడి పరచిరి. ఇంకా మరికొందరు ఆయనకు ముందును వెనుకను వచ్చుచూ "దావీదు కుమారుని జయము! ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక! సర్వోన్నతమున స్థలములో జయము!" అంటూ కేకలు వేసిరి.

పట్టణమంతయూ ఈ గొప్ప సంఘటనతో కదిలిపోయెను. యెరూషలేములోని ప్రతి ఒక్కరు "ఈయన ఎవరో?"యని చెప్పుకొనుచుండిరి. అందువలన అనేకులు "ఈయన గలిలయలోని నజరేతువాడగు ప్రవక్తయైన యేసు" అని చెప్పిరి.

యేసు పట్టణములోనికి ప్రవేశించి యూదుల దేవాలయమునొద్దకు వెళ్ళెను. ఆయన అక్కడ సమస్తవిధమైన వ్యాపారస్తులను వెళ్ళగొట్టెను. క్రయవిక్రయములు చేయువారి బల్లలను పడగొట్టెను. "నా మందిరము ప్రార్థనమందిరమనబడును. అని వ్రాయబడియున్నది. అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను". ఆ తరువాత ఆయన దేవాలయములోనుండి కుంటివారిని, గ్రుడ్డివారిని స్వస్థపరచెను.

యేసు అనేక విషయాలను జరులకు బోధించిన తర్వాత దేవాలయములో అనేక సూచకక్రియలను, వింతలను చేయగా ప్రధాన యాజకులు మరియు

మతపెద్దలు ఆయనను చంప ఆలోచన చేయుటకై కూడి వచ్చిరి. ఏవిధముగా మాయోపాయముచేత ఆయనను సంహరించగలమని వారు చర్చించిరి. వారు పస్కాపండుగ కాలములో ఈ విషయమై ఆలోచన చేసిరి. అయితే పస్కా పండుగ అయిన తదుపరి యేసునుగూర్చి ఆలోచించవచ్చని వారు నిర్ణయించుకొనిరి.

అప్పుడు పంన్రెండు మందిలో ఒకడు ఇస్కరియోతు యూదా ప్రధాన యాజకుల యొద్దకు వెళ్ళి "నేనాయనను మీకప్పగించినయెడల నాకేమి యిత్తు"రని వారినడిగెను. వారు అంగీకరించి ముప్పది వెండి నాణెములు అతనికి ఇచ్చిరి. వాడప్పటినుండి ఆయనను అంగీకరించుటకు తగిన సమయము కొరకు కనిపెట్టుచుండెను.

యేసు యిచ్చిన ప్రత్యేక సూచనలమేరకు శిష్యులు పులియని రొట్టెల పండుగలో మొదటిదినమందు పస్కా భోజనమును సిద్దపరచిరి. దానిని ఆచరించే రాత్రి యేసు పంన్రెండు మంది శిష్యులతో కలిసి భోజనమునకు కూర్చుండి "మీలో ఒకడు నన్ను అప్పగి,చునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నా"నెను. అందుకు శిష్యులు బహుదుఃఖపడి ప్రతివాడును "ప్రభువా, నేనా?" అని ఆయనను అడిగిరి.

యేసు "నాతోకూడ పాత్రలో చెయ్యిముంచినవాడెవడో వాడే నన్ను అప్పగి,చువాడు. మనుష్యకుమారుని గురించి వ్రాయబడిన ప్రకారము ఆయన పోవుచున్నాడుగాని యెవనిచేత మనుష్యకుమారుడు అప్పగించబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమ; ఆ మనుష్యుడు పుట్టియుండనియెడల వానికి మేల"ని చెప్పెను.

ఆయనను అప్పగించే యూదా "బోధకుడా, నేనా?" అని అరువగా ఆయన "నీవన్నట్టే" అనెను.

వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టెను పట్టుకుని దానినాశీర్వదించి విరిచి తన శిష్యులకిచ్చి "మీరు తీసుకుని తినుడి; ఇది నా శరీరము" అని చెప్పెను మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి "దీనిలోనిది మీరందరు త్రాగుడి, ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" అనెను.



వారు భోజనము ముగించిన తరువాత కీర్తనపాడి ఒలీవల కొండకు కలిసి వెళ్ళిరి. అక్కడ యేసు త్వరలో సంభవించనైయున్న అనేక సంగతులను వారికి బోధించెను.

అంతట ఆయన వారిని గెత్సెమనే స్థలములోనికి తెచ్చెను. అక్కడ వారు రాత్రంతా ఆయనతో ప్రార్ధనలో గడపాలని ఆయన వారిని తెచ్చినాడు. యేసు పేతురు, యాకోబు, యోహానులను తనతోకూడ తీసుకువెళ్ళి దుఃఖపడుటకును, చింతాక్రాంతుడగుటను మొదలుపెట్టెను. ఆయనతో కలిసి కూర్చుండమని యేసు వారికి చెప్పెను. బియన వారిని విడిచి కొంత దూరము పోయి తన తండ్రికి ప్రార్ధన చేయుచుండెను. బయల్పరచమడిన విషయాలకొరకై ఆయన ఆరాత్రి ప్రార్థించెను. ఆయన చేసిన ప్రార్థన ఇలావుంది.

"నాతండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నెను నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా ఇష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము".

ఇదే ప్రార్థన ఆయన మూడు పర్యాయములు చేసినట్లు వ్రాయబడినది. ఆయన హృదయము మరణమగునంతగా దుఃఖాక్రాంతమాయెను.

ఆయన శిష్యులు కనీసము ఒక్క గంటకూడా మెలకువగా ఉండలేకపోయినారు. వారందరు నిద్రించిరి. చివరిగా యేసు వారిని నిద్రలేపి "లెండి, వెళ్ళుదము, ఇదిగో నన్ను అప్పగి,చువాడు సమీపించియున్నాడు" అనెను.

## మౌఖిక ప్రశ్నలు :

1. ఏ జంతువుపై యేసు యెరూషలేములోనికి ప్రవేశించినాడు?
2. యేసు పట్టణములోనికి ప్రవేశించుచుండగా జనులు ఎలా ఆయనను చూసారు?
3. యేసును అప్పగించుటకు యూదా ఏమి చేసెను?
4. పట్టణములో ఏపండుగ ఆచరించబడుతుంది?
5. యేసు తనను అప్పగించబోవుచున్నాడని ఎరిగి యూదాను ఎలా హెచ్చరించినాడు?

6. భోజనసమయములో ద్రాక్షరసమును గూర్చి యేసు ఏమని చెప్పాడు?
7. యేసు ప్రకారము, దేనికొరకు రక్తము చింది,చబడుట అవసరమైయున్నది?
8. యేసు తన శిష్యులను రాత్రంతా ప్రార్థనలో గడపడానికి గెత్సెమనేకి తీసుకువెళ్ళినాడు. ఎంతమంది శిష్యులు రాత్రంతా ప్రార్థన చేయుటకు మెలకువగా ఉండగలిగినారు?
9. ఆయన అప్పగించబోవు రాత్రి యేసు చేసిన ప్రార్థన ఏమిటి?

## ఆత్మీయ సత్యాలు – పాఠము 5

### *మత్తయి 20-26*

1. దేవుడు సమస్త విషయాలను తన స్వాధీనమందుంచుకొనియున్నాడు. యేసును ఆశ్చర్యకరముగా పట్టుకోవాలని పరిసయ్యులు దురాలోచన చేయుచున్నారు. అయితే ప్రతిసారి దేవుడు భూమిపై తన పరిపూర్ణ చిత్తమును ప్రదర్శిస్తూనే ఉన్నాడు. యేసు సిలువపై మరణించుటయే ఎల్లప్పుడూ దేవుని చిత్తమైయున్నది.
2. మన హృదయాలలో ఇతరులకు తెలియని వాటిని దేవుడు ఎనుగను. యేసునకు ప్రతిసారి ఆయన శిష్యులు, యూదా తనను అప్పగిస్తారని తెలుసును.
3. యేసు మనలను ప్రేమిస్తున్నాడు. మనము ఆయనను తిరస్కరిస్తున్నప్పటికీ అదే ప్రేమతో మనలను ప్రేమిస్తున్నాడు. యూదాను యేసు బహుగా ప్రేమించినాడు. అతడు ఆయనను అప్పగిస్తాడని ఏశిష్యుడు నమ్మలేకపోయినాడు. అదే విధముగా మనము అనేకసార్లు ఆయనను అప్పగించి, తృణీకరించి, మన జీవితాలపట్ల ఆయన చిత్తమును నిర్లక్ష్యము చేసినప్పటికి ఆయన మనలను ప్రేమిస్తూనేయున్నాడు.
4. మనకు ప్రాయశ్చిత్తము కొరకు లేదా మన పాపక్షమాపణ కొరకు యేసు రక్తము చిందించబడినది. శిష్యులు ఆ సమయములో యేసు మరణించవలెనన్న సత్యమును గ్రహించలేకపోయినారు. ప్రతివ్యక్తి జీవితములోని పాపముల కొరకు దేవుడు పరిహారమును కోరుచున్నాడనీ, ఆపరిహారమే రక్తతర్పణము అని వారు తెలిసికొనలేదు. యేసు తమను ప్రేమిస్తున్నాడు గనుక తమ పాపములు



క్షమించబడినవని అనుకొనినారు. కాని వారి పాపములు క్షమించబడులాగున యేసు చెల్లించవలసిన మూల్యమును గ్రహించుటకు వారికి ఇంకా సమయము అవసరమైయున్నది.

తమ జీవితాలలో పాపము ఉన్నదని అనేకులకు తెలుసు. కొంతమందియైతే యేసు చరితను, ఆయన తమ్మును ప్రేమిస్తున్నాడని వినియేఉంటారు. కాని చాలా కొద్దిమంది పాపపరిహారమునకై దేవుడు రక్తమును కోరుచున్నాడని గ్రహిస్తారు. యేసు దేవుడు గనుక, ఆయన ఒక్కడే ఇంతవరకు భూమిమీద జీవించిన వారిలోగాని, లేక ఇకముందు జీవించబోయేవారిలోగాని ఏ ఒక్క పాపము కూడా లేని వ్యక్తిగా ఉన్నాడు. మనపట్ల ఆయనకున్న అమోఘమైన ప్రేమను బట్టి మనపాపముల కొరకే కాక సర్వలోకముయొక్క పాపమునకు మూల్యము చెల్లించుటకై తన ప్రాణమును బలిగా అర్పించుట కొరకు తన్నుతానే అర్పించుటకు ఆయన కోరుకున్నాడు. ఈ బలియాగమును బట్టి మన పాపములకు క్షమాపణను మరియు దేవునితో సమాధానమును పొందు అవకాశమును మనము కలిగియున్నాము.

మరుసటివారము, క్రీస్తును సిలువ వేయు వివరములను మనము పరిశీలించెదము.

# యేసును గూర్చిన శుభవర్తమానము

క్రిష్టి ఎ.బ్రౌనర్

## “ యేసును అప్పగించుట”-పాఠము 6

***మత్తయి 26-27***

**“అందుకు యేసు నీవన్నట్టే. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండియు, ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురని చెప్పెను” మత్తయి *26:64***

## పునర్విమర్శ :

1. యేసు కన్యకకు జన్మించెను. ఆమె పేరు ..............................
2. లేఖనములు ముందుగా చెప్పినట్లు యేసు ....................... అను పట్టణములో జన్మించెను.
3. లేఖనములు చెప్పినట్లుగా యేసు ............................ దేశమునుండి వచ్చెను. ఎందుకనగా ఆయన హేరోదు రాజుయొద్దనుండి పారిపోవుచున్నాడు.
4. యేసు తండ్రియైన ..................... ఇశ్రాయేలునకు తిరిగివెళ్ళమని స్వప్నమందు చెప్పబడెను. ఎందుకనగా హేరోదు రాజు మరణించినాడు. యోసేపు ఇంకా హేరోదు కుమారునకు భయపడి ...................... ప్రాంతములోని నజరేతు అను పట్టణమునకు తన కుటుంబమును తోడుకొనిపోయెను.
5. యేసు ..................... చే బాప్తిస్మము పొందుటతో తన బహిరంగ పరిచర్యను ప్రారంభించెను.
6. యేసు నీళ్ళలోనుండి ఒడ్డునకు రాగానే ................. పావురము వలె ఆకాశమునుండి దిగివచ్చెను. మరియు ................ స్వరము కూడా



“ఈయనే నా ప్రియకుమారుడు, ఙీయనయందు నేనానందించుచున్నాను” అని వచ్చెను.

7. యేసు అనేకులను స్వస్థపరచెను మరియు అనేకుల............... క్షమించెను.
8. అనేకమైన సూచకక్రియలు చూసిన తర్వాత కూడ యేసు వర్తమానమును గలిలయ ప్రాంతములోని అనేకులు...................... తమ పాపముల విషయమై పశ్చాత్తాప పడనిష్టపడకపోయిరి.
9. ”మారుమనస్సు” అను మాటకు అర్థమేమిటి?
10. యేసు యెరూషలేము పట్టణములోకి ప్రవేశించుచుండగా ఆయనతోనున్నవారు గొప్ప ఊరేగింపుగా వచ్చిరి. ఆ ఊరేగింపులో ఆయన ................ మీద కూర్చున్నాడు.
11. పస్కా పండుగ ఆచరించే రోజు రాత్రియందు యేసు వారిలో ఒకడు తనను .................బోవుచున్నాడని యేసు వారితో చెప్పెను. ఆ సమయమున వారిలో అతడు ఎవరో ఎవరికి తెలియదు.
12. వారు పాపము చేయుచున్న ద్రాక్షరసమును గూర్చి యేసు మాట్లాడినాడు. ఆయన తన రక్తము అనేకులు పాప ...................... చిందింపబడుచున్న ఆయన రక్తమును సూచిస్తుందని ఆయన చెప్పినాడు.
13. శిష్యులు ఈ మాటలు విని యేసు తమ పాపములకొరకు .................... బోవుచున్నాడని ఇంకా గ్రహింపరైరి.
14. భోజనము తరువాత వారందరు ఒలీవల కొండకు పిమ్మట గెత్సెమనేకు వెళ్ళిరి. శిష్యులు ................. యేసు రాత్రంతయు ప్రార్థించెను.
15. “సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు ...................... చిత్త ప్రకారమే కానిమ్ము”ని యేసు ప్రార్థించెను.

యేసు యింకా తన శిష్యులవైపు నడుచుచుండగా, ఆయనను అప్పగించిన యూదా, అతనితోపాటు బహుజనసమూహము కత్తులు గుదియలు పట్టుకొని ప్రధాన యాజకుల యొద్దనుండియు ప్రజల యొద్దనుండియు వచ్చెను. యూదా

యేసునొద్దకు వచ్చి "బోధకుడా, నీకు శుభము" అని చెప్పి ఆయనను ముద్దుపెట్టుకొనెను. అయితే యేసు "చెలికాడా, నీవు ఎందుకు వచ్చితివి" అని అతనికి ప్రత్యుత్తరమిచ్చెను.

వెంటనే యేసు శిష్యులలో ఒకడు దూకుడుగా వచ్చి కత్తి దూసి ప్రధాన యాజకుని దాసులలో ఒకని కొట్టి వాని చెవి తెగనరికెను. యేసు తన శిష్యులను వారించి ఆ మనుష్యుని చెవిని స్వస్థపరచెను. ఆయన ఆ శిష్యునితో పండ్రెండు సేనా వ్యూహములకంటె ఎక్కువమంది దూతలు తాను కోరినయెడల వచ్చి యుద్ధము చేయటుక సిద్ధమనియు, కాని అదంతయు లేఖనములు నెరవేర్చబడునట్లు తండ్రి చిత్తప్రకారము జరుగుతుందని చెప్పెను.

"ఆ గడియలోనే యేసు జనసమూహములను చూచి" బందిపోటు దొంగమీదికి వచ్చినట్టు కత్తులతోను గుదియలతోను నన్ను పట్టుకొనవచ్చితిరా? నేను అనుదినము దేవాలయములో కూర్చుండి బోధించుచున్నప్పుడు మీరు నన్ను పట్టుకొనలేదు. అయితే ప్రవక్తల లేఖనములు నెరవేర్చునట్లు ఇదంతయు జరిగెను".

వెంటనే శిష్యులందరు ఆయనను ఒంటరిగా విడిచి పారిపోయిరి.

యేసును పట్టుకొనినవారు ఆ సమయములో ప్రధాన యాజకునిగానున్న కయప అనునొకని యొద్దకు తీసుకుపోగా అక్కడ ఆయనను విచారించుటకు శాస్త్రులును పెద్దలును కూడియుండిరి.

ఆయనకు మరణశిక్ష విధింప వలెనని ఆయనకు విరోధముగా అనేక అబద్దసాక్ష్యమును సిద్ధము చేసిరి. నిశ్చయముగా అనేకమంది ముందుకు వచ్చిరిగాని ప్రధానయాజకుడు ఆయనను విచారించుటకు వచ్చేంతవరకు ఆయనకు మరణశిక్ష విధింపగలిగిన ఆధారమేమియూ సమకూర్చలేకపోయిరి. అతడు చివరిగా యేసును చూచి, "నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుమని జీవముగల దేవునితోడని నీకు ఆనబెట్టుచున్నాననెను.

అందుకు యేసు "నీవన్నట్టే. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడి పార్శ్వమున కూర్చుండటయు, ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురు"ని అతనితో చెప్పెను.



ఈ సమాధానము వినగానే, ప్రధానయాజకుడు తన బట్టలు చింపుకొని "దేవదూషణ!" అని అన్నాడు. అప్పుడు అక్కడ కూడుకున్నవారందరు యేసును తీసుకొనివెళ్ళి ఆయన ముఖము మీద ఉమ్మివేసి ఆయనను గుద్దిరి. కొందరు ఆయనను అరచేతులతో కొట్టి క్రీస్తూ, నిన్ను కొట్టిన వాడెవడో ప్రవచింపుమనిరి.

ఉదయమైనప్పుడు ప్రధాన యాజకులు, ప్రజల పెద్దలు చివరిసారిగా వచ్చి ఆ ప్రాంతపు రోమా గవర్నరు అయిన పొంతి పిలాతు యొద్దకు ఆయనను తీసుకొనివెళ్ళి తాను యూదులకు రాజునని ఆయన చెప్పుటుంటున్నాడని అతనితో చెప్పిరి.

పిలాతు ఆయనను చూచి "యూదుల రాజువు నీవేనా?" అంటూ ప్రశ్నించినాడు. "నీవన్నట్టే" అని యేసు అతనికి బదులు చెప్పినాడు.

తన విచారణ పూర్తికాగానే, సిలువ వేయుటకు తగిన నేరము యేమియు ఆయనలో పిలాతు కనుగొనలేదు. అంతకుముందు రాత్రి జరిగిన దానింతటి గూర్చి అతని భార్య కలలో మిక్కిలి తొందరపడి యేసును ఏమి చేయవద్దని తన భర్తను హెచ్చరించెను. యూదుల పెద్దలు కేవలము అసూయ చేత యేసును పట్టుకొనిరని ఎరిగినాడు. కాని జనులు ఆయనను చంపమని కేకలు వేయుటకు పెద్దలచే ప్రేరేపింపబడినారని తెలుసుకొని ఆయనను ఎలా విడిపించాలో అతనికి తెలియలేదు.

పస్కా పండుగ సమయములో ప్రతి సంవత్సరము ప్రజల కోరికపై ఒక ఖైదీని విడుదల చేసే ఆచారము పిలాతునకు కలదు. అయితే ఈ సంవత్సరము ఒక ప్రత్యేకమైన ఖైదీ ఉన్నాడు అతనిపేరు బరబ్బా. అందువలన అతడు బరబ్బాను, యేసును చూపుతూ "వీరిద్దరిలో ఎవరిని విడుదల చేయాలని, బరబ్బానా, లేక క్రీస్తు అనబడిన యేసునా?'' అని అడుగగా జనులు పరిసయ్యులచే ప్రేరేపింపబడినవారై బరబ్బను కోరుకొనిరి.

అందుకు పిలాతు "ఆలాగైతే క్రీస్తనబడిన యేసును ఏమి చేతున"ని వారినడుగగా "వానిని సిలువ వేయుమ"ని చెప్పిరి.

పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదే గాని తన వలన ప్రయోజనమేమియు

లేదని గ్రహించి, నీళ్ళు తీసుకుని జన సమూహము ఎదుట చేతులు కడుగుకొని "ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడి" అని చెప్పెను. అప్పుడతడు వారు కోరినట్టు బరబ్బను వారికి విడుదల చేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువ వేయనప్పగించెను.

పిలాతు సైనికులు పిలాతు అధికార మందిరములోనుండి యేసును ప్రేతోర్యమను అధికారమందిరములోనికి తీసుకుపోయి ఆయనను హింసించి అపహసించిరి. వారు ఆయనచుట్టూ సమకూడి ఆయన వస్త్రములు తీసివేసి ఎఱ్ఱని అంగీ ఆయనకు తొడిగించిరి. ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి ఒక రెల్లు ఆయన కుడిచేతిలోనుంచి ఆయన యెదుట మోకాళ్ళూని యూదులరాజా నీకు శుభమని ఆయనను అపహసించిరి. ఆయన మీద ఉమ్మివేసి, ఆ రెల్లును తీసికొని దానితో ఆయనను తలమీద కొట్టిరి. ఆయనను అపహసించిన తరువాత ఆయన మీదనున్న ఆ అంగీని తీసివేసి ఆయన వస్త్రములాయనకు తొడిగించి సిలువ వేయుటకు ఆయనను గొల్గొతా లేక "కపాలస్థలము" అను చోటికి ఆయనను తీసుకొనిపోయిరి.

అక్కడ యేసు సిలువ వేయబడెను. "ఇతడు యూదుల రాజైన యేసు" అని వ్రాసి రోమీయులు సిలువపై ఆయన తలపై ఉంచిరి. యేసు ఇద్దరు దొంగల మధ్య సిలువ వేయబడెను.

మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతయు చీకటి కమ్మెను. ఇంచుమించు మూడుగంటలప్పుడు యేసు "ఏలీ, ఏలీ, లామా సబక్తానీ" అని బిగ్గరగా కేకవేసెను. ఆ మాటకు "నాదేవా, నాదేవా నన్నెందుకు చెయ్యివిడిచితివ"ని అర్థము. ఆ తరువాత యేసు మరలా బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను.

ఆయన ప్రాణము విడిచిన సమయమున అనేక వింతలు సంభవించెను. దేవాలయపు తెరపైనుండి క్రిందికి రెండుగా చినిగెను, భూమి వణికెను, బండలు బద్దలాయెను; సమాధులు తెరువబడెను. నిద్రించిన అనేకమంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధులలోనుండి బయటకు వచ్చి ఆయన లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి.



## మౌఖిక ప్రశ్నలు :

1. యేసు ఎలా అప్పగించబడినాడు?
2. యేసును రక్షించే ప్రయత్నములో ఆయన శిష్యులలో ఒకడు ఒకపని చేసాడు. ఆ పని ఏమిటి? దానికి యేసు ఎలా స్పందించినాడు?
3. ఆయనను అప్పగించే సమయములో శిష్యులందరు ఏమి చేసారు?
4. తోటలోనుండి మనుష్యులు యేసును ఎక్కడికి తీసుకువెళ్ళినారు?
5. అనేక అబద్ధ సాక్ష్యములు ఉన్నప్పటికీ, యేసు దేవదూషణ చేయుచున్నాడని ఎలా ఒప్పగించగలిగిరి?
6. ఉదయము కాగానే యూదుల పెద్దలు యేసును ఎక్కడకి తీసుకువెళ్ళిరి?
7. పిలాతు యేసును విచారించిన తర్వాత, యేసునందు నేరమేమియు కనుగొనలేదుగాని, ప్రజలకు భయపడి వారికి ఒక అవకాశమిచ్చెను. ప్రజలకు అతడిచ్చిన అవకాశము ఏమిటి మరియు ప్రజలు దేనిని కోరుకొనినారు?
8. శిష్యులు యేసు పట్ల ఎలా ప్రవర్తించిరి?
9. మూడుగంటల చీకటి తరువాత యేసు దేవునికి బిగ్గరగా కేకవేసెను. ఈ కేకకు అనువాదము ఏమిటి?
10. యేసు ప్రాణము విడిచినప్పుడు జరిగిన కొన్ని వింతలు ఏమిటి?

## ఆత్మీయ సత్యాలు - పాఠము 6

### మత్తయి 26-27

1. యేసు ఎవరు? "మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండటయు, ఆకాశమేఘారూఢుడై వచ్చుట", యేసు ప్రధాన యాజకునికిచ్చిన ప్రత్యుత్తరమిదే. ఇదే ఆయనకు తుదకు సిలువ మరణమునకు అప్పగించినది. ఆ మనుష్యులు అంగీకరించలేని సమాధానమిది. కాని ప్రతి వ్యక్తి ఈ ప్రశ్నతో ముష్టియుద్ధము చేయాలి. నిజంగా యేసు ఎవరు? నిజంగా యేసు సర్వశక్తుని కుడి పార్శ్వమున

కూర్చుండుట, ఆకాశమేఘారూఢుడై వచ్చుట జరిగితే, మనము ఆయనకు ఎలా స్పందించాలో మనమందరము నిర్ణయించుకోవాలి.

2. యేసు తృణీకరింపబడిన నేరస్థుని స్థానములో సిలువ వేయబడినాడు. బరబ్బ విడుదల పొందినాడు.

బరబ్బ వలె నేను తృణీకరింపబడిన నేరస్థుడిని కాకపోవచ్చు, కాని నేను పాపిని, దేవుని యెదుట నేను కూడా మరణమునకు తగిన పరిహారమును సంపాదించుకొంటిని. రోమా 6:2లో బైబిలు ఈలాగు చెప్పుచున్నది, "పాపము వలన వచ్చు జీతము మరణము". దీని అర్థమేమనగా మన జీవితాలలో మనము చేసిన చెడు పనులన్నింటికి మనము చావవలసియున్నది. మనము బరబ్బ విషయంలో వలె అనేకమైన పాపములు చేసాము అనేది విషయము కాదుగాని లేదా ఆయన శిష్యుల మాదిరి మంచి వ్యక్తులము అనేది సంగతి కానేకాదు.

3. మన జీవితాలలోని పాపములకొరకు పరిహారము చెల్లించుటకు యేసు హింసింపబడి, తీర్పుతీర్చబడి చంపబడెను. ఈ లోకమునకు యేసు రావటానికి కారణము ఇదే. మన పాపములు క్షమింపబడి మనము దేవునియెదుట నిలబడే సమర్థులముగా ఉండాలని దేవుడు మనపట్ల కోరినాడు. కొంతమంది యేసు ఒక హతస్సాక్షి లేదా ప్రవక్త అని చెప్పారు. యేసు స్వయముగా ఒప్పుకొనిన ప్రకారము ఇది వాస్తవము కాదు. తాను దేవుడనని మన పాపములకొరకు చనిపోవుటకు తాను వచ్చినానని ఆయనకు చెప్పుకున్నాడు.

4. యేసు తన ప్రాణమును అప్పగించినాడు. ఏక్షణములోనైనా యేసు సిలువపై నుండి దిగి రాగలడు. తనను అపహసించిన వారిని ఒక ఖడ్గముతో సంహరింపగలడు. కాని తాను ఎంచుకొన్న విధముగా, ఆయన దీనుడై సిలువపై ఆ ఏర్పాటు చేయబడిన గంటవరకు మౌనముగా ఉన్నాడు. ఆ సమయము రాగానే తన ఆత్మను అప్పగించినాడు. మనమ పాపముల కొరకు ఋణమును చెల్లించ ఆయన యిష్టపడినందున చనిపోవుటకు కోరుకున్నాడు. యోహాను 3:16లో బైబిలు యిలా చెబుతుంది, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక



నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను".

తరువాత పాఠములో, యేసు పునరుత్థానమును గూర్చి మనము చదువుతాము. సత్యమేమనగా యేసు చనిపోలేదు, ఆయన సజీవుడు నేడుకూడా నీ జీవితంలోకి రావడానికి యిచ్ఛయించుచున్నాడు. ఆయన నీ పాపములన్నింటి నుండి నిన్ను శుద్ధి చేసి నీ జీవితమును పూర్తిగా మార్చ యిష్టపడుచున్నాడు.

# యేసును గూర్చిన శుభవర్తమానము

**క్రిష్టి ఎ.బ్రానర్**

## "యేసును అప్పగించుట"-పాఠము 7

***మత్తయి 27-28***

**"మీరు భయపడకుడి. సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును; ఆయన ఇక్కడ లేడు. తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు"**

***మత్తయి 28:5-6***

## పునర్విమర్శ :

1. యేసు ................. అను పేరుగల కన్యకకు జన్మించెను.
2. యేసు తన బహిరంగ పరిచర్యను యోహాను అను పేరుగల మనుష్యునిచే ................ పొందుట ద్వారా ప్రారంభించెను.
3. ఆయన బాప్తిస్మము పొందినప్పుడు .................... పావురము వలె యేసు మీదికి దిగి వచ్చెను, ఆకాశమునుండి యొక స్వరము "ఈయన నా ప్రియ ................ ఈయనయందు నేనానందించుచున్నాను" అని మాటలాడెను. ఇది త్రిత్వము యొక్క ముగ్గురు వ్యక్తులను సూచిస్తుంది: ...................... దేవుడు, .......................... దేవుడు మరియు ............... దేవుడు.
4. యేసు అనేక రోగములను స్వస్థపరచెను మరియు అనేకుల ................. క్షమించెను.
5. అనేకమైన సూచకక్రియలు చేసిన తరువాత గలిలయలోని అనేకులు ఆయన మాటలను నిరాకరించి తమ పాపములనుండి ........................... యిష్టపడలేదు.
6. "మారు మనస్సు" అను మాటకు అర్థమేమిటి?



7. ద్రాక్షారసము అనేకుల పాప ..................... కొరకు .............నకు సాదృశ్యము అని యేసు చెప్పెను.
8. యేసును ఆయన ప్రార్ధన చేసుకునే స్థలమునందు పరిసయ్యులు పట్టుకొని కయప అను ప్రధాన ................. యొద్దకు తీసుకొనిపోయిరి.
9. ప్రధాన యాజకుడు యేసును చూచి నీవు .................... అని అడిగెను. అందుకు యేసు అవును నేను ఆయననే అని బదులిచ్చెను. ఆ సమయములో జనులు ఆయన యొద్దకు వచ్చి ఆయన ముఖముపై ............... ఆయనను ................ అరచేతులతో ఆతనను ....................
10. ఉదయమైనప్పుడు పరిసయ్యులు రోమా గవర్నరు అయిన ................. నొద్దకు యేసును తీసుకుపోయిరి.
11. పిలాతునకు యేసునందు ఏనేరము కనబడలేదు. అయితే ప్రజలలో .................. ఎక్కువగుచున్నందున ప్రజలకు భయపడి ఆయనను సిలువ వేయుటకు వారికప్పగించెను.
12. రోమా సైనికులు యేసును హింసించిరి. వారు ఆయన తలపై ......... కిరీటమును ఉంచి, ................ తో ఆయన తలపై కొట్టిరి.
13. ఆయన వ్రేలాడుచున్న సిలువపై "ఇతడు యూదుల ............ యేసు" అను విలాసము వ్రాయబడెను.
14. మధ్యాహ్నము మొదలుకొని మూడుగంటల వరకు ఆ భూమిపై ............ కమ్మెను.

యేసు శిష్యుడైన అరిమతయియ అను ఒక ధనవంతుడు కలడు. ఇతడు పిలాతునొద్దకు వెళ్ళి తన సమాధిలో పెట్టుకొనుటకు యేసు దేహమును తనకిమ్మని అడిగెను. పిలాతు అతని మనవినంగీకరింపగా, యేసు దేహము క్రొత్త సమాధిలో ఉంచబడినది. గుహలో యేసును ఉంచిన తరువాత, సమాధి ద్వారమునకు ముందర పెద్ద రాతిని దొర్లించిరి.

మరుసటి దినము, పరిసయ్యులు యేసు బ్రతికియుండగా తాను మూడవ దినమున తిరిగి లేస్తానని చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొని వారందరు

ఏకముగా కూడుకొని పిలాతునొద్దకు వెళ్ళిరి. యేసు దేహమునకు ఏమైనా జరుగవచ్చును గనుక మూడవ దినము వరకు సమాధిని భద్రము చేయుమని వారు పిలాతును కోరిరి. తమకిష్టము వచ్చిన రీతిలో సమాధిని భద్రము చేసికొనుటకు పిలాతు వారికి అనుమతినిచ్చెను. వారు వెళ్ళి కావలి వారిని కూడ ఉంచుకొని, రాతికి ముద్రవేసి సమాధిని భద్రము చేసిరి.

వారములో మొదటి దినమున, మగ్దలేనె మరియయు వేరొక మరియయు యేసును ఉంచిన సమాదిని చూడవచ్చిరి. వారు అక్కడికి రాగా, మహా భూకంపము కలిగెను. సమాధికి ముద్ర వేసిన రాయి దొర్లింపబడెను. ప్రభువు దూత రాతిమీద కూర్చుండెను. సమాధికి కావలి కాయుచున్న కావలివారు వణకి చచ్చిన వారవలె ఉండిరి.

దూత ఆ స్త్రీలను చూచి “మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వదకుచున్నారని నాకు తెలియును. ఆయన ఇక్కడ లేడు, తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు. రండి, ప్రభువు పండుకొనిన స్థలము చూచి త్వరగా వెళ్ళి , ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి; ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్ళుచున్నాడు. అక్కడ మీరు ఆయనను చూతురు. ఇదిగో మీతో చెప్పితిన”నెను.

వారు భయముతోను మహా ఆనందముతోను సమాధి యొద్దనుండి త్వరగా వెళ్ళి ఆయన శిష్యులకు ఆ వర్తమానము తెలుప పరిగెత్తుచుండగా యేసు వారిని ఎదుర్కొని మీకు శుభమని చెప్పెను. వారు ఆయన యొద్దకు వచ్చి ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కగా యేసు భయపడకుడి, మీరు వెళ్ళి నా సహోదరులు గలిలయకు వెళ్ళవలెననియు వారక్కడ నన్ను చూతురని చెప్పెను.

కావలివారిలో కొందరు పట్టణములోనికి వచ్చి జరిగిన సంగతులన్నింటిని ప్రధాన యాజకులతో చెప్పిరి. కాబట్టివారు పెద్దలతో కూడివచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాలా ద్రవ్యమిచ్చి మేము నిద్రబోవుచుండగా అతని శిష్యులు వచ్చి అతని శవమును ఎత్తికొని పోయిరని చెప్పుడి. ఇది అధిపతి చెవిన పడిన యెడల మేమతని సమ్మతిపరచి మీకేమియు తొందర కలుగకుండ చేతుమని సైనికులతో



చెప్పిరి. అప్పుడు వారు ఆ ద్రవ్యము తీసుకొని తమకు బోధింపబడిన ప్రకారము చేసిరి. ఈ మాట అనేక సంవత్సరముల వరకు ఆ పట్టణము చుట్టుప్రక్కల వ్యాపించియున్నది.

పదునొకండు మంది శిష్యులు యేసు తమకు నిర్ణయించిన గలిలయలోని కొండకు వెళ్ళిరి. వారు ఆయనను చూచి ఆయనకు మ్రొక్కిరి గాని కొందరు సందేహించిరి.

యేసు చివరిసారిగా వారతో మాట్లాడుతూ ఈలాగు చెప్పెను; పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను నాకు శిష్యులుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొలవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోకూడ ఉన్నాను.

ఆమెన్

## మౌఖిక ప్రశ్నలు :

1. అరిమతయియ యోసేపు పిలాతును ఏమి అడిగినాడు?
2. పరిసయ్యులు మూడవ దినము యేసు దేహమునకు ఏదో జరుగుతుందని భయపడినారు. ఎందుకు?
3. మొదటి దినమున యేసును చూచుటకు ఎవరు వెళ్ళిరి. ఈ స్త్రీలు సమాధియొద్దకు వచ్చినపుడు ఏమి చూసిరి?
4. తాము చూచిన దానిని శిష్యులకు చెప్పుటకు వారు తిరిగి వచ్చుచుండగా, వారు ఎవరిని ఎదుర్కొనిరి?
5. యేసు యెరూషలేముతోపాటు వేరొక స్థలమున శిష్యులు తనను కలుసుకొనవలసినదిగా చెప్పినాడు. ఎక్కడ?
6. కొండపై, తన శిష్యులకు చాలా ప్రాముఖ్యమైన ఆజ్ఞను యేసు యిచ్చినాడు.

దయతో ఖాళీలను యేసు మాటలతో పూరించుటకు ప్రయత్నించండి.: “కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను .............. చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి .................... నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధి,చుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను.”

# ఆత్మీయ సత్యాలు – పాఠము 7

## మత్తయి 27-28

1. యేసు నేడు సజీవుడైయున్నాడు. యేసు చెరసాలలో వేయబడి చంపబడే మానవమాత్రుడు కాదు. ఆయన నిత్యుడగు దేవుడు. ఆయన ఆది అంతములు లేనివాడు. శ్రమననుభవించే సేవకుని రూపంలో భూమి మీదకు రావాలని జగదుత్పత్తినుండి దేవుని ప్రణాళికయైయున్నది. ఆ దినమందు ఆ విధానములో సిలువ వేయబడటము అనేది ఆయన చిత్తము. ఆయన సంకల్పములు భంగము కాజాలవు, అంతేకాకుండా ఎవరును ఆయనపై జయమొందలేరు. ఆయన ఇంకను మరి ఎప్పటికినీ సజీవుడైన సత్యదేవుడైయున్నాడు.

2. యేసు చెప్పిన మాటలను పరిసయ్యులు ఆయన మరణము తర్వాత ఆయన సమాధికి కావలికాయు సైనికులు అవసరము ఎందుకనగా తాను తిరిగి లేస్తానని ఆయన చెప్పియున్నాడు అని వారు నిర్ణయించుకున్న సమయములో నమ్మారు. జరిగిన సంగతులను సైనికులు వారితో చెప్పినప్పుడు వారి మాటలను పరిసయ్యులు నమ్మారు. ఈ సంఘటన విషయములో అబద్ధము చెప్పమని కూడా వారు సైనికులకు సొమ్మునిచ్చారు. ఈ నాయకులే బాప్తిస్మమిచ్చు యోహాను యేసునకు బాప్తిస్మమిచ్చినపుడు, ఆయన ఎవరన్నది ధృవపరుస్తూ ఆకాశమునుండి దేవుని స్వరము పలికినపుడు అక్కడ ఉన్నారు. ఆయన చేసిన అనేకమైన సూచకక్రియలకు ఈ మనుష్యులే సాక్ష్యమైయున్నారు. సబ్బాతు దినమందు ఊచచెయ్యిగలవానిని స్వస్థపరచినపుడు వీరే ఆయనపై కోపించినారు. అనేకమంది దయ్యములచే బాధింపబడినవారిలోనుండి ఆయన దయ్యములను వెళ్ళగొట్టుచుండగా వీరు చూసినారు. ప్రజలయొక్క పాపములను ఆయన క్షమించినపుడు వీరు గమనించినారు. పరిసయ్యులకు తెలిసంత ఎక్కువగా మరి ఎవరికినీ యేసు జీవితం మరియు ఆయన సందేశముల గురించి తెలియదు. అయితే దేవుడు వారి స్వంత జీవితాలలోకి అందిస్తున్న దేవుని ప్రేమను ఈ గుంపువారే అంగీకరించలేదు. వారి పాపముల విషయమై వారు పశ్చాత్తాపపడలేదు. యేసుక్రీస్తుతో సంబంధాన్ని కలిగియుండుట ఆయన జీవితమును గూర్చిన సత్యాలను నేర్చుకొనడం మరియు నమ్మడం కంటే ఎక్కువ. అది ఓ క్రొత్త మరియు భిన్న మతము కంటే ఎక్కువే. మన పాపముల విషయమై మనము పశ్చాత్తాపపడి, ఆయనయందు విశ్వాసముంచి, మన జీవితాలను ఆయనకర్పించాలని మనపట్ల యేసు కోరికయైయున్నది. ఆయన మన జీవితాలకు ప్రభువుగాను మరియు నాయకునిగాను ఉండాలని యిచ్ఛయించుకున్నాడు. మన జీవితంలోని ప్రతి ఒక్క దినము ఆయన స్వాధీనములో ఉండాలనేది ఆయన అభీష్టము.

3. యేసు ఎవరు?

- యేసు ఒక కన్యకకు జన్మించినాడు.
- యేసు తాను దేవడనని చెప్పుకున్నాడు.
- అనేకమైన సూచకక్రియలను యేసు చేసియున్నాడు. తమ పాపముల విషయమై పశ్చాత్తాపపడినవారిని క్షమించినాడు.
- న్యాయస్థుడైన దేవుని యెదుట మన జీవితాలలోని పాపమునకు మూల్యము చెల్లించుట కొరకు యేసు సిలువపై మరణించినాడు.
- యేసు మృతులలోనుండి పునరుత్థానుడై నేడు సజీవుడైయున్నాడు.
- నేను నాపాపముల విషయమై పశ్చాత్తాపపడి నా జీవితమును ఆయనకర్పించాలని నా విషయములో యేసు కోరుచున్నాడు.

మనకు మాదిరిగా ఉండుటకొరకు యేసు చనిపోలేదు. మన జీవితాలలో మనము

చేసిన చెడ్డకార్యములన్నిటికొరకు దేవుని యెదుట నిలువబడుటకై నీ, నా స్థానములోకి వచ్చి యేసు మరణించినాడు అని బైబిలు మనకు బోధిస్తుంది.

**"ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును".** రోమా *10:13*

* దీని అర్థమేమనగా నా గతమును గురించి నేను ఆలోచింపక, నా జీవితములోనికి వచ్చి నా పాపములన్నింటిని క్షమించి నా జీవితములో నివశింపమని నేను యేసును అడుగగలను.
* దీని అర్థము, యేసు నా హృదయములోనికి ప్రవేశించిన క్షణమే నా గత, వర్తమాన, భవిష్యత్ పాపములన్ని దేవునియెదుట ఇంతకుముందే క్షమింపబడియెన్నవి. నేను చేసిన దేనిని బట్టి ఇలా జరుగలేదు. నేను మంచి మతమును ఎంచుకున్నందుకు ఇలా కాలేదు. నేను శక నైతిక వ్యక్తిగా మారినందుకు ఇది సంభవించలేదు. నా తలిదండ్రులు ఒక మంచి గుంపునుండి లేదా సామాజిక వర్గమునుండి వచ్చినందుకు ఇది సాధ్యపడలేదు. యేసు సిలువపై మరణించినపుడు ఆయన ముందుగానే చెల్లించిన బల్యర్పణను నేను అంగీకరించినందువలననే ఇది నాకు ప్రాప్తించినది.
* ఈ క్షణమునుండి నిష్కళంకుడైన దేవుని దృష్టిలో నేను పరిశుద్ధుడైన వ్యక్తిగా మరలా కనబడుచున్నానని దీని అర్థము. పాపమువలన వచ్చు జీతము మరణము అని బైబిలు చెబుతుంది అయితే నేను ఆయనను శెంబడించుటకు ఆశించినట్లైతే క్రీస్తు మరణము నన్ను నూతన సృష్టిగా చేయుటకు సరిపోతుంది.
* ఇప్పుడే నీ జీవితములో దేవుడనుగ్రహించు పాపక్షమాపణను నీవు కోరుకుంటే, నీవు క్రీస్తు శిష్యుడవు కావాలనుకుంటే, ఈ క్షణమే నీహృదయములోనికి రమ్మని నీవు ఆయనను అడుగవచ్చును. ఏదైనా ఒక ప్రత్యేక మతస్థలములో ఉండనవసరములేదు, ఏవైనా ప్రత్యేక మాటలు లేదా మంత్రాలు చెప్పవలసిన పనిలేదు. నీవు దేవుని యెదుటికి వచ్చి యేసు దేవుడని నమ్ముచున్నట్లు ఆయన నీ జీవితానికి ప్రభువుగాను లేదా నిన్ను నియంత్రి,చువానిగాను ఉండునట్లు నీవు కోరుకుంటున్నట్లు చెప్పవలెను.



ఈ విధంగా నీవు ప్రార్థన చేయవచ్చును:

"తండ్రీ, నేను పాపినని నాకు తెలుసు. నా పాపములనుండి నన్ను రక్షి,చుటకు యేసు సిలువపై మరణించి సమాదినుండి లేచినాడని నేను నమ్ముచున్నాను. నా పాపముల విషయమై నేను పశ్చాత్తాపపడుచున్నాను. నాజీవితములోనికి వచ్చి నా పాపములన్నింటిని క్షమించుము. నేను నా జీవితమును నీకర్పిస్తున్నాను. నీవు నన్ను ప్రేమిస్తున్నందులకై నీకు వందనములు. యేసు నామములో ప్రార్థిస్తున్నాను. ఆమెన్"

4. ఇదిగో, నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోకూడ ఉన్నాను యోహాను 14:2లో బైబిలు ఇలా తెలియజేస్తుంది. "నా తండ్రి యింట అనేక నివాలములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును, మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండుసాగున మరల వచ్చి నాయొద్దనుండుటకు మిమ్మును తీసుకొని పోవుదును.

తమ జీవితాలను ఆయనకు సమర్పించే ప్రతి ఒక్కరు అనగా అతడు లేదా ఆమె పరలోకము అనబడే స్థలములో నిత్యము ఆయనతో గడుపుతారని యేసు మనకు వాగ్ధానము చేసినాడు. పరలోకము అనేది తండ్రి యిల్లు. ఒకసారి మన జీవితాలలోనికి యేసును ఆహ్వానిస్తే, మనము యేసుతో నిత్యము జీవిస్తుంటాము. దాని అర్థమేమనగా భూమిపై మనతో యేసు ఉంటాడు, అలాగే మనము చనిపోయినప్పుడు నిత్యత్వములో పరలోకములో ఆయన మనతోను ఉంటాడు.

***మన వట్ల యేసునకు గల ప్రేమ నిజముగా నిరంతరముండును గాక!***